## భూమిపై సశరీరంగా ఉన్న

# కల్కి అవతారం



- 2000 వ సంవత్సరానికి మానవజాతికి జరగబోతూ ఉన్నదని ఎదురు చూసిన అద్భుత సంఘటన జరిగిపోయింది.
- -- ఏ అవతారం కోసం మీరు అందరూ ఎదురుచూస్తున్నారో, ఆ అవతారం తన <u>దుష్టశిక్షణ అనే పని ముగించుకుని</u> సశరీరంగా భౌతికంగా ఉన్నది.
- దుష్టశిక్షణ తరవాత అవతారం యొక్క రెండవ ఉద్దేశ్యం శిష్టరక్షణ. అంటే, సాధువులకు కావలసిన వాతావరణాన్ని ఏర్పరచడం.

మీరు కూడ సాధువులుగా మారితే, ఆ వాతావరణంలో, ఆ సమాజంలో ఉంటారు.

- ఆ సమాజం ఇప్పటికే ఏర్పడివుంది.

డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ M.Sc., Ph.D.

# భూమిపై సశరీరంగా ఉన్న కల్కి అవతారమూర్తి

ఎడిటర్ : గురు సీతారాం

రెండవ ఎడిషన్ :
4.6. 2006

వెల : రూ. 40.00

ప్రతులకు :
పి. సీతారామయ్య,
7-7-45/5, సుజాతా హాస్పిటల్ దగ్గర,
నరసయ్య అగ్రహారం,
భీమవరం - 534 203, ప.గో. జిల్లా.
ఫోన్ నెం. : 99853 33039
08816 - 234615

పబ్లిషర్స్ :
విశ్వకర్మ పబ్లికేషన్స్, భీమవరం

ప్రింటర్స్ :
సాయి ఆఫ్‌సెట్ ప్రింటర్స్, భీమవరం

# భూమిపై సశరీరంగా ఉన్న
# కల్కి అవతారం

విషయ సూచిక


| | |
|---|---|
| జరిగిపోయిన కల్కి అవతారాన్ని గుర్తించండి | 4 |
| గురు పరంపరే కల్కి అవతారము | 30 |
| భూమిపై సశరీరముగా ఉన్న కల్కి అవతారము | 50 |
| సమర్థ సద్గురు స్పర్శ ధ్యాన విధానము | 61 |


మౌంటు శంబాలా,
దేశ్‌ముఖ్ రోడ్, బాటు సింగారం, హైదరాబాద్ వారి సౌజన్యంతో

# జరిగిపోయిన కల్కి అవతారాన్ని గుర్తించండి

(7.3.2001 రాత్రి 11.00 నుండి 12.00 గంటల వరకు సప్త ఋషి ఆశ్రమం, గుంటూరులో డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారు ఇచ్చిన ఉపన్యాసము)



- మానవజాతి ఎదురుచూస్తోన్న కల్కి అవతార ప్రాదుర్భావం జరిగిపోయింది
- కల్కి అవతారం తన పని మొదలెట్టేసింది
- ప్రకటీకరణకు ముందే అవతారం పుడుతుంది
- ఈ చదువులు చదివించడం అంటే పిల్లల్ని చంపేయటమే
- సమాజాన్ని అనుసరిస్తే మీరు అవతారాన్ని గుర్తించలేరు
- సవ్యంగా ఆలోచించటం నేర్చే ప్రతి వ్యక్తి అవతారమూర్తి లేదా సహాయకుడు అయివుంటాడు
- అవతారమూర్తులు మూఢ విశ్వాసాలను పోగొడుతూనే వాటిలో ఉన్న సత్యాలను బయటకి తీస్తారు
- కల్కి అవతారానికి ఉపయోగపడాలి అంటే మీరు ధ్యానవిధానంలో నిష్ణాతులు అవ్వాలి
- గురుసత్తాయే కల్కి అవతారము

ఓం ............ ఓం ............ ఓం ............

గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీగురవేనమః

అఖండమండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్
తత్పదం దర్శితంయేన తస్మై శ్రీగురవేనమః

నేటి సమాజంలో ఉన్న అనేక పరిస్థితుల్ని మనస్సులో ఉంచుకొని, కొన్ని విషయాలు మనం సుస్పష్టముగా అర్థం చేసుకుంటే, రాబోయే రోజులలో చాలా అద్భుతమైనటువంటి కార్యక్రమాలు మన ద్వారా జరగవచ్చును.

- శ్రీ అంచేత ఇప్పుడు చెప్తున్న మాటలను మీ మనస్సులో ముద్రించుకోండి.
- -- ఎన్‌గ్రేవ్ ఇట్ ఇన్ యువర్ బ్రెయిన్స్. మీ బ్రెయిన్స్‌లో చెక్కుకోండి.

**నేను చెప్పబోతున్న మాటలు ఏమిటీ అంటే,**

ఏ అవతారము కోసము మానవజాతి
ఎదురు చూచుచున్నదో,
ఆ కల్కి అవతార ప్రాకాట్యము
జరిగిపోయింది.

బుద్ధుడు తిరిగి మళ్ళా మైత్రేయునిగా పుడతాడనీ, క్రైస్ట్ మళ్ళా తిరిగి వస్తాడని, ఇలాగ బుద్ధుడి యొక్క పునరాగమనము, లేకపోతే క్రైస్ట్ యొక్క పునరాగమనముల గురించి మనం వింటోన్న, వినినటువంటి మాటలు. ఇది కాకుండా అసలు జగద్గురువు స్వయముగా ఒక ప్రతిజ్ఞ చేసి ఉన్నాడు.

యదా యదా హి ధర్మస్య గ్లానిర్భవతి భారత
అభ్యుత్థానమధర్మస్య తదాత్మానం సృజామ్యహం
(భగీ. 4-7)

ఎప్పుడెప్పుడు ధర్మము క్షీణించి, అధర్మము వృద్ధియగుచుండునో, అప్పుడప్పుడు నన్ను నేనే సృష్టించుకొనుచుందును (నేను అవతరించుచుందును).

పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతామ్
ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే
(భగీ. 4-8)

సాధు, సజ్జనులను సంరక్షించుట కొఱకును, దుర్మార్గులను వినాశమొనర్చుట కొఱకును, ధర్మమును లెస్సగ స్థాపించుట కొఱకును నేను ప్రతియుగము నందును అవతరించుచుందును.

ఇది ఆ రీయప్పీరియన్స్ (పునరాగమనం) గురించే చెప్తుంది.

- శ్రీ "మళ్ళీ మళ్ళీ నేను వస్తాను, ఒకసారి కాదు, అనేకసార్లు."
- -- ఇదీ మీరు మనస్సులో ముద్రించుకోవలసినటువంటి విషయం.

అంచేత, అది ఏదో ఒక అద్భుతము, క్రైస్టే మళ్ళీ పుడతాడు, బుద్ధుడే మళ్ళీ పుడతాడు అని కాదు. జగద్గురువే మళ్ళీ మళ్ళీ అనేక రూపాలలో పుడతాడు. అదీ మీకు అర్థం అవ్వవలసిన విషయం.

ఇక్కడ క్రైస్ట్ కాదు మళ్ళీ పుట్టటం,
బుద్ధుడు కాదు మళ్ళీ పుట్టటం,
కృష్ణుడు కాదు మళ్ళీ పుట్టటం,

- జగద్గురు చేతనత్వం ఎప్పుడు, ఎప్పుడు, ఎక్కడ, ఎక్కడ, ఏ యే అవసరం ఉంటుందో దాని కొరకు పుడతాడు.

-- పాక్షికంగా పుట్టొచ్చు,
పరిపూర్ణంగా పుట్టొచ్చు.

ఆవేశ అవతారాలు అంటాం.

**ఆవేశ అవతారాలు అంటే ఏమిటి?**

వాడిలో ఏం లేదు. ఒకానొక పరిస్థితులలో వాడికి వీరావేశం వచ్చేసి యుద్ధాల్లో, వాటిల్లో మనుష్యులు చాలా అద్భుతంగా ప్రవర్తిస్తూంటారు. మామూలుగా అయితే వాడికంత గొప్పదనము ఉండదు.

- అలాగే పరిస్థితుల దృష్ట్యా, అవసరమైనప్పుడు జగద్గురువు యొక్క "ఆవేశ అవతారాలు" కూడా ఉంటాయి.

-- అవి తాత్కాలికంగా ఉంటాయి.
ఆ ఆవేశం దిగిపోగానే మళ్ళీ మామూలు మనిషి అయిపోతారు.

ఇదీ మీరు అర్థం చేసుకోవలసినటువంటి విషయం.

**అంచేత, క్రైస్ట్ పుట్టినా, బుద్ధుడు పుట్టినా, పుట్టేది ఏమిటి?**

గురుచేతనత్వము.

- మళ్ళీ మళ్ళీ గురుచేతనత్వము ఆకాశంలోంచి అవతరించి, మళ్ళీ ఆకాశంలోకి వెళ్ళిపోతూవుంటుంది.

ఎక్కడ నుంచి వచ్చిందో మళ్ళీ అక్కడికే ఆ అవతరణ వెళ్ళిపోతూవుంటుంది.

**అవతరణ అంటే ఏంటి?**

పై నుంచి క్రిందకి దిగటం.

- ఆకాశతత్త్వములో సర్వవ్యాపి అయిన ఆ జగద్గురువు ఎప్పుడూ ఉంటాడు.

24 గంటలు, 365 రోజులు, గంటకి 60 నిమిషాలు, ప్రతీ సెకండూ గురువు ఎప్పుడూ ఆ అనంత సూక్ష్మలోకాల్లో జీవించే ఉంటాడు.

- అతని యొక్క భౌతిక ప్రాదుర్భావము పరిస్థితుల్ని బట్టి జరుగుతూవుంటుంది.
- దానిని 'గురుసత్తా' అని మనం పేరు పెట్టుకున్నాం.

-- 'వరల్డ్ టీచర్' అని ఒకడు పేరు పెడితే, 'మైత్రేయుడు' అని ఇంకొకడు పేరు పెడతాడు.

అంచేత పేర్ల గురించి దెబ్బలాట ముందు మానటం నేర్చుకోవాలి.

పేర్లు కాదు, అవగాహన.

ఒకే ఘాట్‌కి నాలుగువైపులా మెట్లు ఉన్నాయి, నీళ్ళుకావాలి. ఏ వైపు నుంచి మెట్లు దిగినా మీకు లభించేది ఒకే నీరు.

✧ తూర్పు ఘాట్ నుంచి వచ్చాం. మేం ఇండియన్స్‌మి,

-- పశ్చిమ ఘాట్‌నుంచి వచ్చాం మేము, క్రిస్టియన్స్‌మి,

-- ఇంకొక ఘాట్ నుంచి మేము దిగాం జలాశయంలోకి, ముస్లిమ్స్‌మి.

-- ఇంకొక ఘాట్‌లోంచి దిగాం మేము, బౌద్ధులం.

పేర్లు భిన్నం.

శ్రీ ఏ దిశ నుంచి వచ్చారో ముఖ్యంకాదు, ఏ గమ్యానికి వెళ్ళారో ముఖ్యము.

***ఆ గమ్యం నిర్ణయించేదెవరు?***

గురుసత్తా.

కానీ ఆ గురుసత్తా మనకి కావలసిన రీతిలో ఉపయోగపడాలి అంటే,

మన దృష్టితో పోల్చుకుంటే, గురు సత్తాని మనం ఉపయోగించుకోము.

***అసలు జరిగేదేమిటి అంటే,***

గురుసత్తాకి మనం ఉపయోగపడతాం.

శ్రీ కానీ మన దృష్టితో చూసినప్పుడు గురు సత్తాకి మనం ఉపయోగపడాలంటే, కొన్ని బాహ్య పరిస్థితులు, శరీరగత పరిస్థితులు అవగాహన చేసుకోవాలి.

✽ ఇవి అవగాహన చేసుకొని దానికి తగినట్టు జీవించేటటువంటి విధానమే

కల్కి అవతార చిత్రీకరణ,
పిక్చరైజేషన్ ఆఫ్ ద కల్కి అవతార.

కల్కి అవతార చిత్రీకరణ కనక మనం స్పష్టముగా అర్థము చేసుకుంటే,

***మనకి ఏం కనిపిస్తుంది?***

✽ మేఘాలలో, ఆకాశంలోంచి, ఒక తెల్లని గుర్రం మీద కత్తి పట్టుకున్నటు వంటి ఒక వీరుడు కనిపిస్తాడు.

కల్కి అవతారం అంటే అదేగా మనకి కనిపించేది! మానవ శరీరధారే. 10 తలలు, 15 తలలు అవీ ఏం లేవు. రాముడికీ లేవు, కృష్ణుడికీ లేవు.

శ్రీ దీనిని మనం అర్థం చేసుకోవడానికి ప్రయత్నం చేస్తే, కల్కి అవతార ప్రకటీకరణ జరిగిపోవటమే కాకుండా,

-- అది తన పని మొదలెట్టేసిందని కూడా మీకు అర్థమైపోతుంది.

"కానీ అవతరణ జరిగిపోయి ఉంటే మనకెందుకు కనిపించటంలేదు?"

కొంచెం అది కూడా అర్థం చేసు కుంటే కొన్ని సమస్యలు భవిష్యత్తులో మనకి ఉత్పన్నము కావు.

రావణవధ జరగటానికి కొన్ని వందల సంవత్సరాల ముందే రాముడి జననము జరిగిపోయింది. ఆ కాలంలో రాముడు పరి పాలించిందే వేల వేల సంవత్సరాలు. అసలా యన చనిపోవడం మర్చిపోయాడు. మళ్ళా యముడు వచ్చి గుర్తుచేస్తాడు. రావణా సురుడు వేల వేల సంవత్సరాలు తపస్సు చేసి వరాలు పొందాడు. అంచేత రామ - రావణ యుద్ధం జరిగేటప్పటికి గ్యారంటీగా రాముడికి వేల సంవత్సరాల వయస్సు ఉంటుంది అని ఒక ఊహ.

- అంటే రాముడు పుట్టాక కొన్ని వేల సంవత్సరాల తర్వాత రామ - రావణ యుద్ధం జరిగింది.
- కృష్ణుడు పుట్టిన 120 సంవత్సరాల తర వాత మహాభారత యుద్ధం జరిగింది.

**ఇదెలా చెప్పగలము అంటే,**

కచ్చితంగా లెక్కలు చెపుతున్నారు. మహాభారత యుద్ధం జరిగినప్పుడు కృష్ణుడి వయస్సు 120 సంవత్సరాలు, అర్జునుడి వయస్సు 84 సంవత్సరాలు అని చాలా కచ్చితంగా పెద్దలు చెప్తున్నారు.

అంటే కృష్ణావతారం మహాభారత యుద్ధం కంటే ముందే జరిగిపోయింది.

**అంటే ఏమిటి,**

- అవతార ప్రాకట్యం యొక్క చరమోచ్ఛ స్థితి కంటే 120 సంవత్సరాలు ముందే కృష్ణావతారము జరిగిపోయింది.

అంతేకదా! రాముడూ అంతే. పరశు రాముడూ అంతే. బుద్ధుడూ అంతే. వీళ్ళు అందరూ అవతారమూర్తులని కదా!

ఈనాటి మహాత్ముల గురించి మనం చూసుకున్నా, ముందు ఆ మహాత్ములందర్నీ పిచ్చివాళ్ళు అన్నాం మనం. పగలాఠాకూర్ - చిన్నప్పుడు రామకృష్ణ పరమహంస ముద్దు పేరు. ముద్దు పేరేం కాదది. నిజంగా వెర్రా డనుకున్నారు.

వెర్రి వెంకయ్యస్వామి. ఇప్పుడు? శ్రీ శ్రీ శ్రీ భగవాన్ వెంకయ్యస్వామి! సమా రాధనలు చేస్తారు.

**అంచేత ఇక్కడ మనం అర్థం చేసుకోవలసింది ఏమిటంటే,**

- అవతారం కొరకు వేచివుండటం కాదు,
- జరిగిపోయిన అవతారాన్ని మీరు గుర్తిం చగలిగితే, ఆ అవతారాన్ని మీరు ఉప యోగించుకోగలరు.

భౌతిక జగత్తులో, భౌతిక శరీరధారి అయినటువంటి అవతారాన్ని గుర్తించగలిగి తేనే కదా, మీరు ఆయనతో కలిసి దెబ్బలాడ గలిగేది. కండిషన్ అది.

- అంచేత కల్కి అవతారం కోసం వేచి ఉండటం కాదు,

కల్కి అవతారం జరిగిపోయిందేమో!
జరిగిపోతే దాన్ని గుర్తించగలమా?

ఇది క్రొత్త విధానం కాదు.
ఇదీ పాత విధానమే.

కృష్ణుడు పుట్టినప్పుడు "ఆ వయసులో ఉన్న బాలలు అందరినీ కూడా చంపేయండి!" అన్నాడు కంసుడు.

- ఇప్పుడూ మనం ఆదే పని చేస్తున్నామేమో చాలా జాగ్రత్తగా ఆలోచించాలి.
-- చంపేయుటం అంటే శారీరకంగా చంపక్కర్లేదు.
- పుట్టిన పిల్లల్ని వాళ్ళు ఎదగవలసిన దారిలో ఎదగనివ్వకుండా, వాళ్ళకి పనికిరాని చదువులు చదివిస్తూ,
-- దానికి వేలకి వేలుపోసి శిక్షణ ఇప్పించడమనేది పరమ దౌర్భాగ్యము.
-- అది వాళ్ళని చంపేయడమే అని గుర్తించగలగాలి ముందు మనం.
- శారీరకంగా మీరు చంపేయక్కర్లేదు. వాళ్ళని పనికిరాకుండా తయారుచేస్తున్నారు.

**మనం పనికొచ్చే విద్య ఏమిటి?**

అది ఇంకా మనకి తెలీదు.
అది అవతారమూర్తి చెప్పాలి.

అవతారమూర్తిని మనం గుర్తిస్తే, ఆయన చెప్పిన విషయాలు మనకి అర్థమైతే, అప్పుడు దానికి తగిన ఆచరణ మనం చేయగలుగుతాం.

అవతారమూర్తిని గుర్తించటానికి ఉదాహరణలు కావలసినన్ని ఉన్నాయి.

- జగద్గురువు యొక్క అవతారం ఎప్పుడెప్పుడు వచ్చినా,
-- ఆ జగద్గురువు చెప్పే విధానాలలో కొన్ని కామన్ థింగ్స్ ఉంటాయి.

ఉదాహరణకి మహానుభావుల్ని వాళ్ళి కనుక మనం చూస్తున్నంతే, క్రీస్తు - కృష్ణుడి యొక్క జననంలో చాలా సామ్యం కనిపిస్తుంది. కృష్ణుడు జైల్లో పుట్టాడు. క్రైస్ట్ గొర్రెల పాకలో పుట్టాడు. కదా! ఎవరూ లేనిచోట.

**క్రైస్ట్ జననానికి సంఘటన ఏమిటంటే,**

శిశ్వ పుట్టబోతున్నాడని పేరు నమోదు చేసుకోవటానికి ఎలక్షన్ టైంట్లోలాగ వాళ్ళు వెళుతున్నారు. అప్పుడూ రూల్స్ ఉండేవి. ఈవిడ గర్భవతి. కానీ ఆ టైమ్‌కి నమోదు చేసుకోవాల్సిందే కనుక, ఎవరి ఊర్లోకి వాళ్ళు వెళ్ళిపోయి నమోదు చేసుకోవాలి. వెళ్తున్నారు. అందరూ నమోదు చేసుకోవడానికి వస్తారు కదా! రష్‌గా ఉంది. ఏ ధర్మశాలలో అయినా ఉందాము అంటే అవన్నీ క్రిక్కిరిసిపోయి ఉన్నాయి. అంచేత గొర్రెలపాకలో ఉన్నారు.

క్రైస్టూ అంతే. మన కృష్ణుడు ఎలాగైతే జైల్లో పుట్టాడో, ఎవరికీ అక్కర్లేని స్థలంకదా! జైలులో ఉండటానికి ఎవరూ ఇష్టపడరు. అక్కడ పుట్టాడు. ఇద్దరూ అలాగే పుట్టారు.

**పుట్టగానే జరిగింది ఏమిటి?**

"చిన్న వయసులో ఉన్న పిల్లలు ఎవరైనా ఉంటే వాళ్ళని చంపేయండి." క్రైస్ట్ కోసమూ చంపబడ్డారు పిల్లలు. కృష్ణుడి కోసము రాజాజ్ఞ ద్వారా చంపబడ్డారు.

**రాజ ఆజ్ఞ అంటే ఏమిటి?**

విద్యా విధానము.

ఉదాహరణలో మనం అక్కడ అర్థం చేసుకోవలసింది అది. ఈ కథలన్నీ మనకి సింబాలిక్‌గా చెప్పబడతాయి.

**సింబాలిక్‌గా ఎందుకు చెప్పబడుతాయి అంటే,**

అలా చెప్తేనే ఆ కథలు గుర్తుంటాయి మనకి. మమూలుగా కరెక్టయిన విద్య అభ్యసింపబడలేదు అని మనం చెప్పామనుకోండి కథల్లో, గుర్తుండదు. కానీ ఇంత పరమ కిరాతకంగా ఈ సంఘటన చెపితే గుర్తుంటుంది.

**తరవాత ఏమయింది?**

పుట్టిన దగ్గర నుంచి జగద్గురువుకి కష్టాలే. ఆ కష్టాలలో ఉన్న సామరస్యం మనం వెతుక్కోవాలి.

**ఒకటి ఎవరు?**

శకటాసురుడు.

**శకటాసురుడు అంటే ఏమిటి?**

వీల్స్, చక్రములు.

**వీల్స్ అంటే ఏమిటి?**

శ్రీ సమాజం ఏ దారి వెంట వెళుతోందో, ఆ దారి వెంటే వెళ్ళాలి అనేటటువంటి భ్రమ మనలో పోతే కాని,

-- మీరు ఆ అవతారాన్ని గుర్తించలేరు.

అందుకని నేనొక ఫార్ములాను చెప్తూ వుంటాను. చిన్నప్పటి నుంచి అదే ఫార్ములా చెప్తున్నాను, ఇప్పుడూ అదే చెప్తాను.

శ్రీ అందరూ అనుకునేది కరెక్ట్ కాదు.

-- ఫస్ట్ బెస్ట్! అందరూ అది మంచి అనుకుంటే గ్యారంటీగా అది తప్పు!

**ఎంచేతంటే,**

శ్రీ అందరూ మంచి అనుకొని చెయ్యగలిగినప్పుడు అవతారం అక్కర్లేదు!

**అవతారం ఎప్పుడొస్తుంది?**

ధర్మగ్లాని జరిగినప్పుడు వస్తుంది.

**అంటే ఏమిటి?**

శ్రీ ఏది ధర్మమో, ఏది అధర్మమో మనకి తెలియనప్పుడు, అది తెలియజేయటానికి వస్తుంది.

❖ అంచేత ఏది ధర్మమో, ఏది ఉచితమో నీకు తెలిసిపోతే అసలు అవతారమే అక్కర్లేదు.

అంచేత మొట్టమొదట మనం అంద రమూ గుర్తుంచుకోవలసింది ఏమిటంటే,

"ఏమి చేయవలెనో అది మాకు తెలి యుట లేదు. ......"

కార్పణ్యదోషోపహతః స్వభావః
పృచ్ఛామి త్వాం ధర్మసమ్మూఢచేతాః
యచ్ఛ్రేయస్స్యాన్నిశ్చితం బ్రూహి తన్మే
శిష్యస్తేఽహం శాధి మాం త్వాం ప్రపన్నమ్.

(భ.గీ. 2 - 7)

కృపణత్వము అను దోషముచే కొట్టబడినవాడ నగుటచే ధర్మవిషయమున సందేహముగలిగి నిన్నడుగుచున్నాను. ఏది నిశ్చయముగ శ్రేయస్కరమో దానిని చెప్పుము. నేను నీకు శిష్యుడను, శరణుబొందిన నన్ను (ఈప్రకారముగ నడువుము అని) శాసింపుము.

"నేను నీ శిష్యుడిని, నాకు మంచిదేదో నువ్వు చెప్పు" అని అర్జునుడు శ్రీకృష్ణుడిని అడిగాడు. అది కూడా ఎప్పుడు?

84 ఏళ్ళ వయస్సు వచ్చాక.

✧ జగద్గురువుతో కలిసి జీవిస్తున్నటువంటి, శివుడితో యుద్ధం చేసి పాశుపతాస్త్రాన్ని సంపాందించినటువంటి మహావీరుడికి ఏది ఉచితమో, ఏది అనుచితమో అర్థం కాలేదు.

ఏది ఉచితమో, ఏది అనుచితమో మనకి తెలిసిపోయి మనం క్రిటిసైజ్ చెయ్యటం మొదలెట్టామనుకోండి, అంటే ఏం చేస్తున్నాం? రెండు తప్పులు చేస్తున్నాం.

ఒకటి, గ్యారంటీగా మనకు తెలీదు ఏది ఉచితమో, అనుచితమో. ఈ క్రిటిసిజమ్ వల్ల ఏం చేస్తున్నారు వాతావరణాన్ని?

చాలా జాగ్రత్తగా ఈ చెప్తొన్నటువంటి మాటలు విని అర్థం చేసుకోండి. చెప్తొన్నటువంటి విషయం ద్వారా ఎక్కడికి తీసుకెళుతున్నానో నేను అర్థం చేసుకోండి.

❀ కల్కి అవతారముతో కలిసి పనిచేసే భాగ్యము మీరు దీని వల్ల పొందవచ్చు. <u>కలిసి పనిచేసే భాగ్యము.</u>

శ్రీ కృష్ణుడితో గోపబాలకులు ఎలా పని చేశారో,

-- రాముడితో వానరులు ఎలా పని చేశారో,

-- అలాగే మీరు కల్కి అవతారముతో కలిసి పనిచేయగలరు.

కానీ ఆ అవతారాన్ని గుర్తించాలి.

రామకృష్ణ పరమహంసకి అనేకమంది కన్ఫర్మ్ చేశారు ఆయన అవతారమని. కాని ఈ కాలంలో ఎంతమంది నమ్ముతున్నారు ఆయన అవతారమని. పండితులు చెప్పినా. తమాషా అది.

శ్రీ మీకు నచ్చకపోతే పండితులు చెప్పినా వినరు మీరు.

మనకి ఉన్న తెలివితేటలు అలా ఉంటాయి.

ఆయన మహాపురుషుడు అని, మహా మహా పండితులు ఒకసారి ఆయన ముందు నమస్కరించారు కదా! నమస్కరిస్తే భారత దేశీయులందరు ఏమవ్వాలి? రామకృష్ణ మిషన్ వర్కర్స్ అవ్వాలి. అవునా, కాదా?

అయ్యారా?

అవలేదంటే అర్థమేంటి?

నేను ఏం చెప్తున్నానో జాగ్రత్తగా అర్థం చేసుకోండి. అనేక భ్రమలు మీరు తొలగించుకోవడమే కాకుండా, 'ఆ తొలగిపోయిన భ్రమ' అంటే భ్రమ లేదు ఇంక మీకు, అది మీ ఆచరణలో కన్పించాలి.

మీ ఆచరణలో కనిపించలేదు అంటే అర్థమేంటి అంటే, మీకు భ్రమ పోలేదని.

- ఆ భ్రమ ఇవాళ మీకు పోవాలి. అవతారాన్ని గుర్తించగల్గాలి.
- గుర్తించిన తరవాత మీరు దానికి అనుగుణ్యంగా జీవించగలగాలి.

**అవతారంలో ఉన్నటువంటి తమాషా ఏమిటంటే,**

గవర్నమెంటే ఏదైనా ఒక చిన్న సవరణ తీసుకురాదలుచుకుంటే, ఏం చేస్తుంది? ముందు అసలు దాని మీద డిస్కషన్ పెడుతుంది. తరవాత మిగతావంతా కూడా.

- అలాగే గ్లాని జరిగింది, ఇంక ఫలానా ఆమె కడుపులో అవతారము పుట్టబోతున్నాడు అని ముందే చెప్తారు.

**ఎవరికి?**

అవతారము వల్ల ప్రాణహాని సంభవించే వాళ్ళకి ముందు చెప్తారు.

మీరు చాలా జాగ్రత్తగా ఇది అర్థం చేసుకుంటే, అవతారాన్ని మీరు చాలా ఈజీగా గుర్తించేయగలరు.

**అవతారం వస్తోందని ముందెవరికి తెలుస్తుంది?**

అవతారం వల్ల చచ్చిపోయే వాళ్ళకి
తెలుస్తుంది.

కాదా? ఆలోచించండి! "రాముడు పుడతాడు, ....." ఇదంతా ఎవడికి తెలిసింది ముందు? రావణుడికి. మామూలు వాళ్ళకి ఎవడొస్తే ఏమైంది? అంచేత అవతారం నీ కోసం, నా కోసం జరగదు.

ఒక వ్యక్తి కోసం
అవతారం జరగదు.

అంచేత అవతారం జరిగితే, ఆ అవతారం వల్ల మార్గిమమ్ ఎవడు నష్టపోతాడో, వాడికి అవతారం పుట్టిందని ముందు అర్థం అవుతుంది.

కానీ అది అవతారం అనుకోడు. వాడు అవతారం అనుకుంటే లొంగిపోతాడు.

రావణాసురుడు భక్తుడే. నిజంగా రాముడు దేవుడే అని అతను నమ్మి ఉంటే సరెండర్ అయిపోయేవాడు. అంత అహంకారి ఏం కాదు.

శివుడు వచ్చివుంటే సరెండర్ అయి పోయి ఉండేవాడేగా! మహాశివభక్తుడు, ప్రాణం ఇచ్చేశాడు గదా! రాముడికి సరెండర్ కాలేకపోవటానికి కారణం ఏమిటంటే, అతను అవతారమని అర్థం కాలేదు. 'నేనే మహా గొప్పవాణ్ణి, వీడు మామూలు నరుడు.' నరులలో అసలు వాడిని చంపగలిగేవాడు పుట్టడని గదా! అసలు హీ డోన్ట్ కేర్ ఇట్.

మీరు ఆ భావం అర్థం చేసుకోండి. అదే తప్పు మనం కూడా చేస్తున్నాం. అసలు మనం ఆ స్థాయిలో లేం కూడా. రావణాసురుడు గుర్తించగలిగే స్థాయిలో ఉన్నాడు. వాడి లెవెల్ వేరుకదా! వాడి తపశ్శక్తే వేరు.

- అంచేత ఈ కల్కి అవతారము వస్తే మొట్టమొదట దెబ్బతినే వాళ్లు ఎవరో, వాళ్ళని మనం గుర్తించగలిగితే,
- -- వాళ్ళు ఎవరిని చూసి భయపడుతున్నారో మీకు అర్థమైతే,
- -- అది అవతారము అయివుంటుంది.

అప్పటికీ, ఇప్పటికీ మానవసమాజంలో కొంచెం తెలివితేటలు, లాజిక్, రేషనలిజమ్, అవగాహన పెరిగాయికదా! అంచేత కొంచెం ఆలోచించండి.

- సొంతంగా మనిషి ఆలోచించగలిగితే, వాడు కచ్చితంగా రాజుకి హాని కలగ చేస్తాడు.

ఈ కాలం అంతేకదా! ముఠా రాజకీయాలే తప్ప, వ్యక్తిగతంగా గొప్పవాడు రాజు అవ్వడం లేదు.

- ఇది వరకు రాజు అయితే వాడికి బలమైనా ఉండాలి, లేకపోతే ఇతరత్రా ప్లస్ పాయింట్స్ ఏదైనా ఉండాలి వాడికి.

వ్యక్తిగతంగా మహావీరుడై ఉండాలివాడు.

**ఇప్పుడేమిటి,**

"ముఠా ఉంటే చాలు నీ వెనకాతల. నువ్వెవడివో మాకనవసరం. ముఠా ఉంటే నువ్వు తప్పు చేస్తున్నా నిన్ను వదిలేస్తాం.

- అలాంటి వాళ్ళకి ప్రమాదం ఎక్కడ నుంచి వస్తుంది?
- -- సవ్యంగా ఆలోచించగలిగే వాడు ఎవడైనా ఉంటే.

***అంచేత అవతారం ఎవడై ఉంటాడు?***

సవ్యంగా ఆలోచించటం నేర్పగలిగే ఏ వ్యక్తి ఉన్నా కూడా, వాడు ఈ కాలపు అధికారులకి ప్రమాదం.

- అంచేత సవ్యముగా ఆలోచించటము అనేది నేర్పగలిగే వ్యక్తిత్వం ఎవరిలో ఉన్నా, ఎక్కడ ఉన్నా, వాడు "అవతారమూర్తి" అయినా అయివుండాలి,
- -- లేకపోతే అవతారమూర్తి యొక్క పనికి సహాయకారి అయినా అయివుండాలి.

అవతారాన్ని ఎలా గుర్తిస్తాం అనేదానికి ఇది ఫస్ట్ మనం గుర్తుంచుకోవాలి.

**రెండవ లక్షణం ఏమై ఉండాలి అవతారమూర్తికి?**

- తనకి హాని కలగజేసేటటువంటి వాళ్ళకి మాగ్జిమమ్ రక్షణ కల్పిస్తాడు.

ముందే కంసుడిని చంపెయ్యలేదు. ముందే రావణాసురుడిని చంపలేదు.

**ఎవరిని చంపాడు?**

ముందు వాళ్ళ క్రింద ఉన్నటువంటి వాళ్ళని ఫినిష్ చేస్తారు.

- అవతారం యొక్క ప్రక్రియను మీరు చూసుకోండి.

-- మీరు అవతారాన్ని ఇలా గుర్తించాలి.

అలా ఇది మనసులో పెట్టుకుంటే, ఈ స్కేల్ పెట్టటమే.

- ఆ స్కేల్‌కి ఎవడు కరెక్ట్‌గా ఉంటే వాడు అవతారమూర్తి, లేకపోతే అవతారమూర్తి యొక్క సహాయకుడు.

గోపబాలకులు వాళ్ళు చేసినటువంటి ప్లస్ పాయింట్, మహా మహా మునులు చేయలేనిది ఏమిటి అంటే, కేవలం ప్రేమతో అవతారమూర్తికి రక్షణ కల్పించగల్గారు.

ఋషులు చెయ్యలేనిదది. ఋషులు దాచవచ్చుకదా! వాళ్ళ మంత్రశక్తి, యంత్రశక్తి, యోగశక్తితో కృష్ణుడిని రక్షించవచ్చుకదా!

రైటా, తప్పా, దాని గురించి నేను మాట్లాడటం లేదు. అవగాహన గురించి చెప్తున్నాను. దానికి కారణాలు మళ్ళా ఉంటాయి. మనం మాట్లాడితే ఋషుల మీద పడిపోతాం. గబుక్కున ఋషుల్ని అంత తేలిక అంచనా వేయకండి. మన ఆలోచనా విధానానికి ప్లస్ పాయింట్‌గా చెప్తున్నానంతే.

మనకంటే తక్కువ స్థాయిలో ఉన్న వ్యక్తులు అవతారమూర్తికి సహాయం చేయగలిగారే, మనం ఎందుకు చేయలేమనే పాయింట్ మీద చెప్తున్నాను తప్ప, ఋషులు చేయలేదు అనటం లేదు.

- ఋషుల యొక్క రక్తంతోనే అవతారమూర్తి వచ్చేది.

అంచేత వాళ్ళేం చెయ్యలేదని కాదు. వాళ్ళే అవతారమూర్తికి కారణాలు. ఎందుకంటే నా మాటల్లో మళ్ళా మీరు భ్రమకి వెళ్ళిపోతే చాలా కష్టం. ఋషులని మనం చాలా చాలా గౌరవంగా చూడాలి.

**కానీ నేను మాట్లాడేది ఏమిటి?**

మనకంటే తక్కువ ఉన్నవాళ్ళే హెల్ప్ చేయగలిగారు అవతార మూర్తులకు అనే భావనతో చెప్తున్నాను.

- అంచేత ముందు మీరు గుర్తించాల్సింది ఏమిటంటే, ఆ అవతారమూర్తి ఎక్కడెక్కడ దేన్ని ఖండిస్తున్నాడు?

**దేనిని ఖండిస్తాడు ముందు?**

శకటాసురుడిని ఖండిస్తాడు.
పరంపరంలను ఖండిస్తాడు.

**పరంపరలు అంటే ఏమిటి?**

మూఢ విశ్వాసాలను ఖండిస్తాడు.

- అలాంటి వ్యక్తి ఎవడొచ్చినా వాడు అవతారమైనా అయివుంటాడు, లేకపోతే అవతారమూర్తికి సహాయపడే వాడైనా అయివుంటాడు.

రాముడైనా అయ్యుండాలి, జాంబవంతుడైనా అయ్యుండాలి, సుగ్రీవుడైనా అయ్యుండాలి, అంగదుడు, నలనీలులైనా అయ్యుండాలి. ఇదంతా కాకపోతే ఆఖరికి ఉడుత అయినా అయ్యుండాలి. అంతేకదా!

- అంచేత గుర్తించటానికి మళ్ళా అక్కడ స్కేలు ఏమిటంటే, వాళ్ళు చేసే పని యొక్క తీవ్రతని బట్టి, వాళ్ళ లెవెల్‌ని మీరు అంచనా వెయ్యొచ్చు.

అంచేత రెండవది ఏమిటి? మూఢ విశ్వాసాలను కటింగ్. **శకటాసురుడు.**

సుడిగుండాలు - ఒకసారి శ్రీకృష్ణుడు బరువై పోతాడు. వాయువు ఎత్తలేకపోతుంది.

**అంటే ఏమిటి?**

శాశ్వత, నిత్య నూతనమైనటువంటి, సనాతనమైన సత్యము ఎప్పుడూ బరువుగానే ఉంటుంది. దాన్ని కదపలేవు నువ్వు. నా గచ్ఛతి. అది ఎక్కడికీ వెళ్ళదు.

ఆకాశతత్త్వం ఎక్కడికి వెళుతుంది? దాన్ని ఎవడు ఎత్తగలడు? ఎవడూ ఏం చేయలేడు. వాడు ఆకాశతత్త్వంలో ఉండగలడు కాని, ఆకాశతత్త్వం బయట ఉండలేడు. సర్వమావృత్యతిష్ఠతి.

**అంచేత రెండవ పాయింట్ ఏమిటి?**

- వాడు మూఢ విశ్వాసాల్ని ఎత్తి పారేస్తున్నా, మూఢ విశ్వాసాలలో కూడా కొన్ని సత్యాలు ఉంటాయి.
-- ఆ సత్యాన్ని పోనివ్వరు.

మనం అది చాలా జాగ్రత్తగా చూసుకోవాలి. లేకపోతే హిప్పీలందరూ కరెక్ట్ అనుకుంటే చాలా కష్టం.

**మళ్ళా ఏం చూసుకోవాలన్నది,**

- వాళ్ళు మూఢ విశ్వాసాలు, సనాతన సాంప్రదాయాల్లో మంకుపట్టు పట్టుకుని కూర్చునే వాటి మీద దెబ్బకొడతారు.
-- కాని వాటిలో ఉన్నటువంటి బరువైన వస్తువులు ఉన్నాయే, నిత్య నూతన శాశ్వత సత్యాలు వాటిలో ఉన్నాయే,
-- వాటిని మళ్ళా బయటికి తీసుకొస్తారు.

అంచేత సాంస్కృతికంగా, కల్చరల్‌గా వర్క్ చేసేటటువంటి ప్రతివాడు అవతారం కాకపోవచ్చు. మంచివాడు కావచ్చు.

వాడు అవతారం కాదు, అవతార పురుషునికి సహాయపడే వాళ్ళల్లో ఒకడు.

అంటే ఇప్పుడు సీతను వెతకటానికి వెళుతూవుంటే మైనాకుడు, సురస, అలా. లేకపోతే హనుమంతుడు కూర్చున్న చెట్టు యొక్క కొమ్మ, లేకపోతే లంకను కాల్చడానికి గుడ్డ కూడా ఉపయోగపడిందిగా! ఆ గుడ్డ ముక్క, అలాంటి వాళ్ళన్న మాట వీళ్ళు. కానీ ఆ పనిలో సహాయకులే. ఇంత వరకు అర్థమయింది కదా!

అంచేత ఇలాంటి అవతారమూర్తులు లేక అవతారమూర్తికి సహాయకులు ఎవరు అంటే, మన గురుసత్తా ప్రణాళికలో[1] ఉన్న వాళ్ళందరూ అలాంటి వాళ్ళే. సి.వి.వి., బ్లావెట్స్కీకి ఫుల్ ఓట్లు వెయ్యాల్సిందే మీరు. ఇలా అందరికీ ఫుల్స్ ఓట్స్. మనకి దీని గురించి ఈ లెక్చర్‌లో డిస్కషన్ అక్కర్లేదు. వీళ్ళందరూ అవతారాలైనా అయ్యుండాలి. లేకపోతే కచ్చితంగా వాళ్ళ సహాయకులే.

అంచేత మీరు ఏం చెయ్యాలి ఇంక?

వాళ్ళ పని తప్ప ఇంకొకటి ఏం
చేయకూడదు మీరు.

కానీ, వాళ్ళ పని తప్ప ఇంకొకటి ఏం చేయకూడదు అంటే, ఎలా చెయ్యాలి వాళ్ళ పనికి హెల్ప్? ప్రశ్న అదికదా!

❃ దానికి ఆ కల్కి అవతార ప్రాకట్య చిత్రీకరణ జరిగింది.

-- ఆకాశతత్త్వములో, ఆకాశంలో గుర్రం ఉంటుంది. నేల మీద నడవదది.

-- కల్కి అవతారము మేఘాలలో ఉంది.

☝ అదే నేను నిరంతరం సమర్థ సద్గురు స్పర్శ ధ్యానవిధానం గురించి చెప్పేది.

-- మీరు దాన్ని ఆత్మరాజ్యస్థాపన ధ్యాన విధానముగా గుర్తించండి.

❃ స్వరాజ్యస్థాపన అన్నా,
రామరాజ్య స్థాపన అన్నా,
<u>ఆకాశంలో చరించగల్గుట.</u>

"అంటే నేను ఆకాశంలో ఎగిరివి గలవా మాస్టారు?"

నువ్వు ఆకాశములోకి లీనమైపోవాలి అంటే, నువ్వు ఉండవ్వు. ఇంక నువ్వు ఆకాశంలో ఎగిరేదేమిటి?

☝ ఆకాశంలో లీనమైపోగలిగే వ్యక్తులు కల్కి అవతారానికి సహాయపడగలరు.

---

1. గురుసత్తా ప్రణాళికలో మాస్టరుగారు సెలెక్ట్ చేసిన ఆరుగురు గురుజంటలు -
   1. సి.వి.వి., మేడమ్ బ్లావెట్స్కీ, 2. లాహిరి మహాశయ, పరమహంస యోగానంద, 3. అరవిందో, శ్రీమాతా మిర్రా, 4. శ్రీరామకృష్ణ పరమహంస, శారదామాత, 5. శ్రీరామ శర్మ ఆచార్య, మాతా భగవతీదేవిశర్మ 6. శిరిడీసాయి, సత్యసాయి.

❀ అదే సమర్థ సద్గురు స్పర్శ ధ్యానముగా నేను మీకు అందించాను.

చాలా అద్భుతమైనటువంటి ధ్యాన విధానమది. ఎంచేత? మరి మిగతా వాటితో పోల్చి చూస్తే ఏమిటి క్రొత్త?

మహేష్ యోగి యొక్క ధ్యాన విధానంలో అద్భుతాలున్నాయని సైంటిఫిక్‌గా ప్రూవ్ చేశారుకదా! ఇంక దాంట్లో డౌటే లేదు. 6,000 పేజీల సైంటిఫిక్ ప్రూఫ్ ఉంది. 3 గంటల రికార్డెడ్ క్యాసెట్ నా దగ్గర ఉంది. భావాతీత ధ్యానము.

✧ భావాతీత ధ్యానము కంటే ముందు రెండు విషయాలు కలిపాను నేను.

ఒకటి, పతంజలి యోగసూత్రాలు కలపాను.

***దాని తరవాత ఏం కలిపాను?***

✧ షట్ చక్రాలు.

దాని తరవాత భావాతీత ధ్యానము.

దాని తర్వాత లలితా సహస్రనామము.

<u>శ్రీమాతా శ్రీమహారాజ్ఞీ శ్రీమత్సింహాసనేశ్వరీ</u>
<u>చిదగ్నికుండసంభూతా దేవకార్య సముద్యతా</u>

**ఉద్యతా** అంటే తయారవటం. ఉద్యుక్తుడవటం. సముద్యతా అంటే బాగుగా తయారవడం.

✧ ఇంక ఇంతకంటే గొప్ప ధ్యానం మీకు ఎక్కడ నుంచి వస్తుంది?

కానీ చేస్తే. చెప్తే లాభం లేదు.

అంచేత ఆ పిక్చర్‌ని అర్థం చేస్కోండి.

**కల్కి అవతారం యొక్క పిక్చర్.**

❀ అంచేత ఎక్కడ, ఎక్కడ ఏ విధానాలు మిమ్మల్ని ఆ ఆకాశస్థితిలోకి తీసుకెళ్ళ గలవో, ఆ విధానాలు చెప్పే ప్రతీ చోటూ కూడా కల్కి అవతారానికి ఉపయోగపడుతుంది.

శ్రీ అంచేత మీరు కల్కి అవతారానికి ఉపయోగపడాలి అంటే,

-- <u>ఆ ధ్యాన విధానంలో నిష్ణాతులవ్వాలి.</u>

***ఇంకొక విషయం మీరు గమనించాల్సింది ఏమిటి అంటే,***

అవతారమూర్తి ప్రకటీకరణకి ముందే తనకి కావల్సిన పరిస్థితులను తను నిర్ణయించేసుకుంటాడు. "ఫలానా టైమప్పుడు వాలిని చంపాలి. ఫలానా టైమప్పుడు సుగ్రీవుడుతో స్నేహం అవ్వాలి. ఫలానా టైమప్పుడు హనుమంతుడు కలుస్తాడు. ఆ హనుమంతుడే నా పనిచేస్తాడు."

హనుమంతుడే చేస్తాడని ఆయనకి తెలుసు.

***ఏమిటి కారణం?***

నాలుగు వేపులా అందరినీ పంపిస్తే ముద్రిక ఎవరికి ఇచ్చాడు?

ఎందుకు హనుమంతుడికి ఇచ్చాడు?

**తెలుసు అతనికి ఎవడు చేస్తాడో!**

- కల్కి అవతారము యొక్క పని ఎవడు చేయగలడు అంటే,
- -- ఆకాశతత్వాన్ని అర్థం చేసుకున్నవాడు.

ఆకాశతత్వం ఏమిటి ఇప్పుడు సైంటిఫిక్‌గా ఆలోచిస్తే? స్పేస్ ఏజ్ ఇది. ఇప్పుడు మనం జీవిస్తున్నదే స్పేస్ ఏజ్ అని పేరు దానిది, అనదర్ ప్రూఫ్.

**కల్కి అవతార ప్రాకాట్యం ఎప్పుడౌతుంది అంటే,**

స్పేస్ ఏజ్ వచ్చినప్పుడు అని.

అర్థమౌతోందా?

✧ అంచేత మనం కల్కి అవతార ప్రాకాట్యంలో ఉన్నాం అని అర్థమైపోతోంది. ఇంక ఆ అవతారాన్ని గుర్తించాలి. ఆ అవతారానికి తగిన పనులు మనం చేస్తే అదృష్టవంతులం.

- శత్రు శిబిరంలో ఉన్నా కూడా మీరు హెల్ప్ చేయవచ్చు.

ద్రోణుడి ఉదాహరణ చెప్తూవుంటానుకదా! మీకు ద్రోణుడి యొక్క ఉదాహరణ చాలా సార్లు చెప్పాను. అతను శ్రీకృష్ణుడికి ఎగెనెస్ట్. కానీ చేసినదంతా కృష్ణుడికి హెల్ప్ చేసేదే. ద్రోణుడు చేసినంత హెల్ప్ అర్జునుడు కూడా చేయలేదు.

అంచేత మీకు తత్వము బోధపడితే ఆపొజిట్ కేంప్‌లో ఉన్నా కూడా హెల్ప్ చేయవచ్చు.

శకుని నాకు చాలా ఇష్టమంటాడు కృష్ణుడు. శకుని మామ ఎవడికి చాలా ఇంపార్టెంట్? దుర్యోధనుడికి. కానీ ప్రీతిపాత్రుడు ఎవరికయ్యాడు? అవతారమూర్తికి.

- అంచేత మీరు ఎక్కడ ఉన్నారు అనేది ఇంపార్టెంట్ కాదు.
- -- మీ బాధ్యతలు, మీ పనులు అవతార మూర్తికి అనుగుణ్యంగా ఉంటే, మీరు ఎక్కడ ఉంటే అక్కడ చెయ్యొచ్చు.

**ఇప్పుడు అవతారమూర్తి ఎక్కడ ఉన్నాడు?**

ఆకాశతత్వంలో ఉన్నాడు.

ఆకాశతత్వం లేనిదెక్కడ?

**అందువల్ల ఇప్పుడు కార్యక్రమాలలో చెప్పేది ఏమిటి?**

మీరు ఎక్కడికీ వెళ్ళక్కర్లేదు.

కల్కి అవతార కార్యక్రమాలు మీరు చేయదల్చుకుంటే మొట్టమొదట మీకు గుర్తుండవలసింది ఏమిటి అంటే,

- మీరు ఎక్కడికీ వెళ్ళక్కర్లేదు.
- -- మీలో ఉన్న ఆకాశంలో ఉన్న జగద్గురువుని పట్టుకోండి.
- -- అది మీరు చేయలేకపోయారనుకోండి, మొత్తం వేస్ట్.

**ఎంచేతంటే,**

ఏ యుగానికి, యే అవతారానికి

కావలసిన పరికరాలు దానికి కావల్సిందే తప్ప, నాకిది నచ్చలేదు, నాకు అలా ఉండాలి, ఇలా ఉండాలి అంటే, ఓ.కె! అలా ఉండాలంటే, అలా ఉన్నప్పుడు చూద్దాం.

అంచేత ఆ ధ్యానము, ధ్యానానికి కావల్సినటువంటిది ఏ ఆధారంతో నేను చెప్తున్నాను? కల్కి అవతారం యొక్క చిత్రీకరణ అలా జరిగింది.

***దాని తర్వాత ఏముందక్కడ కల్కి అవతారం దగ్గర?***

గుర్రం ఉంది.

తెల్లటి గుర్రం మీద ఎక్కి వస్తాడు.

ఠ గుర్రము అంటే మనస్సు, లేకపోతే శక్తి.

మనస్సుని మన అవగాహన కోసం 3 భాగాలుగా చెప్పుకోవచ్చు.

① అసలు నియంత్రణ లేని మనస్సు

② పాక్షికంగా నియంత్రణ ఉన్న మనస్సు

③ పరిపూర్ణముగా నియంత్రణ ఉన్నటువంటి మనస్సు

***ప్రస్తుతం మనం ఉన్న స్థితి ఏమిటి అంటే,***

అనియంత్రితమైనటువంటి మనస్సులో ఉన్నాం. కోరికలే గుర్రాలైతే అనే స్థితి అన్నమాట. గుర్రాలే. కాని ఏ గుర్రం ఎక్కుతావని? అన్ని గుర్రాల మీదా ఎక్కలేవుకదా! అసలు రెండు పడవల మీద కాళ్ళు పెడితేనే ప్రమాదమన్నారు. ఇప్పుడు రెండు గుర్రాలు కాదు, అనేక గుర్రాలు.

❀ గుర్రాల క్రిందపడి మనం నలిగిపోతున్నాం తప్ప, ఏ గుర్రం మీదా నువ్వు స్వారీ చేయలేవు. ఆఖరికి ఫుడ్ మీద.

ఎస్.ఎస్.వై. కేంప్ పెట్టి భోజనం తినమంటే నాతో చాలామంది చెప్పారు, "మేం అసలు భోజనం చేయలేకపోతున్నాం, చచ్చిపోతున్నాం" అని. రైటా, తప్పా, నేను దాని గురించి మాట్లాడటం లేదు.

❀ అనియంత్రితమైన మనస్సు వల్ల వచ్చిన బాధలు తప్ప ఫుడ్‌లో ఏం లేదు.

☺ నువ్వు రాఫుడ్ 20 రోజులు కచ్చితంగా తింటే 100కి 100 మార్కులు లెక్కల్లో వస్తాయి అని మేథమెటిక్స్ స్టూడెంట్‌కి చెపితే, గ్యారంటీ ఇస్తే, తినకుండా ఉండేవాడు ఎవడూ ఉండడు అని నా నమ్మకం. గ్యారంటీ ఉంటే. కదా!

అంచేత నియంత్రణ లేనటువంటి మనస్సక్కడ.

❀ మనకి వచ్చేటటువంటి బాధలన్నీ కూడా నియంత్రణ లేనటువంటి మనస్సు వల్ల వస్తాయి.

❀ పాక్షిక నియంత్రణ మనస్సు ఉన్న వ్యక్తులు కొందరు ఉన్నారు.

-- వాళ్ళు ప్రపంచంలో చాలా గొప్ప వాళ్ళుగా చెలామణి అవుతున్నారు.

-- వాళ్ళని 5 కేటగిరీస్‌లో విభజించాం.

① బిజినెస్ మెన్
② పొలిటీషియన్స్
③ సైంటిస్టులు
④ అభినేతలు
⑤ సాహితీవేత్తలు

ఈ ఐదుగురికి కూడా మనలాంటి కోరికలే ఉన్నాయి. వాళ్ళ కోరికలు కూడా కంట్రోలేం లేదుకాని, కొంతసేపు మాత్రము, కొన్ని విషయాలలో వాళ్ళు ఫుల్ కంట్రోల్‌లో ఉంటారు. పాక్షిక కంట్రోల్.

❀ అంచేత ఈ ఐదు కేటగిరీస్‌లో మనం లేమనుకోండి, అప్పుడు మనం ఏ కేటగిరిలో ఉన్నట్లు?

-- కచ్చితంగా అనియంత్రిత మనస్సే. గుర్రం ఎక్కామో, పడతాం. అన్‌కంట్రోల్డ్.

***ఈ బిజినెస్‌మేన్ వాళ్ళూ, వీళ్ళూ?***

పాక్షిక కంట్రోల్.

శ్రీ అందువల్ల వాళ్ళు గురువులకి దగ్గర అవుతారు. ఎంచేతంటే,

-- వాళ్ళు పార్షియల్లీ సక్సెస్‌ఫుల్.

"వాళ్ళనే పిలుస్తారు గురువుగారు, డబ్బున్న వాళ్ళని తప్ప మిగతా వాళ్ళని చూడరు!"

వాడికి మార్కులు వచ్చాయి, నా మనస్సు కంట్రోల్‌లో ఉంచుకోగలనని వాడు ప్రూవ్ చేసుకున్నాడు. వాడిది దారి తప్పయి ఉండవచ్చు. అర్థమౌతోంది కదా!

ఈ 5 కేటగిరీస్ వాళ్ళకి పాక్షికంగా నియంత్రితమైనటువంటి మనస్సు ఉంది.

పాక్షిక కంట్రోల్ తర్వాత వచ్చే కేటగిరీ, ఇప్పుడు అసలు కావలసిన కేటగిరి.

తెల్ల గుర్రం. వైట్ హార్స్

***తెల్ల గుర్రం అంటే అర్థమేమిటి అంటే,***

అరజ్జు - అర్జునా.
రజ్జు అంటే దారం, పాశం.

శ్రీ అరజ్జు అంటే, కోరికలు లేకుండా నువ్వు స్వారీ చేయగలగాలి.

❀ కోరికలు లేకపోతే స్వారీ ఎందుకు అనే మానసికస్థితిలో మనం ఉన్నాం.

"అసలు కోరికలే లేకపోతే ఇంకెందుకు సార్ ఇదంతాను, అసలు ఇంక దేవుడెందుకు, దెయ్యమెందుకు?"

మన ఆలోచనా విధానం మీరు చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. కోరికలే లేకపోతే మనకి దేవుడూ అక్కర్లేదు, సరే, దెయ్యమూ అక్కర్లేదు. ఇవంతా ఎందుకు మనకి, కోరికలు తీర్చడానికి. మరి అది కాదుకదా!

శ్రీ తెల్ల గుర్రం అంటే అర్థం ఏమిటంటే,

-- కోరికలు లేవు, ఏమీ లేవు.
కానీ మనస్సు కంట్రోల్‌లో ఉంటుంది.

- ఆ నియంత్రితమైనటువంటి, పరిపూర్ణ మైన నియంత్రణ ఉన్న మనస్సు గల వ్యక్తిని "యోగి" అంటాం.

వాడికి భౌతికమైనటువంటి, మనం కోరేటటువంటి కోరికలుండవు. అందేత వాడు వైరాగి అనిపించుకుంటాడు.

**కానీ వాటి గురించి తెలిసున్న వాళ్ళు ఏమనుకుంటారు,**

ద కింగ్ ఆఫ్ కింగ్స్

క్రైస్టుని ఏమని పిలుస్తాం?
శిరిడీ సాయిబాబాని ఏమంటున్నాం?

"మహారాజాధిరాజ యోగిరాజ".

పరిపూర్ణమైనటువంటి నియంత్రణ కలిగిన మనస్సు కలవాడు, తెల్లగుర్రము.

శ్రీ ఈ నియంత్రణ ఉంటే సరిపోదు, తెల్ల గుర్రం మీద స్వారీ చెయ్యాలి మళ్ళా.

-- ఆ తెల్లగుర్రం వచ్చేసరికల్లా అయి పోయింది సాధన అనుకుంటున్నాం.

-- నాకు ఏ కోరికలూ లేవు, శాంతంగా ఆ స్థిరమైనటువంటి మానసికస్థితిలో ఉండిపోయాను అంటే కుదరదు.

తెల్ల గుర్రమే అది. కారు ఉంది ఇంట్లో అంతే. ఏం లాభం!

**ఏం చెయ్యాలి మనస్సు?**

ఉపయోగించుకోవాలి.

ఆ ఉపయోగించుకునే విధానం నేర్చుకోవటానికి ఒక పరికరం కావాలి.

**ఏమిటా పరికరం అంటే,**

శరీరం. శరీరంతో కదా గుర్రం మీద ఎక్కుతావు. మనస్సు ఉంది, కానీ మనస్సు, శరీరం ఒక కంట్రోల్‌లో ఉండాలి, మనస్సు కి, శరీరానికి లింక్ ఉండాలి.

- ఈ మనస్సుకి, శరీరానికి పరిపూర్ణమైన లింక్ ఉన్నప్పుడు, కొన్ని చిత్ర విచిత్ర మైన పనులు చేయగలిగేటటువంటి వ్యక్తులు ఏర్పడతారు.

-- వాళ్ళని గ్రేట్ అంటాం మనం. మహా.

మహా అంటే గ్రేట్ అని.

చక్రవర్తి అశోకుడు, బుద్ధుడు, ఐన్‌స్టీన్, మేడమ్ క్యూరీ. అభినేతలలో చూసు కుంటే, ఎన్.టి.ఆర్. లాంటి వాళ్ళు ఒక రాముడి పోర్షన్ వేశాడంటే రాముడే దిగివచ్చా డని అనిపిస్తాడు మీకు.

ఏం అందరూ వేసేయవచ్చుకదా అలాగ! ప్రపంచంలో అతని కంటే అంద గాళ్ళు లేరనా మీ ఉద్దేశ్యం?

ఆ టాలెంట్ ఉంది, ఆ యోగం ఉంది, యోగ్యత ఉంది. మిస్ యూఙ్ అవ వచ్చు, లేకపోతే యూఙ్ అయిందేమో, ఎవ రికి తెలుసు?

వుయ్ డోన్ట్ నో.

**ఇక్కడేం జరిగింది వీళ్ళకి?**

పరిపూర్ణమైన కంట్రోల్ కొంతకాలం పాటు ఉంది వాళ్ళకి. యూక్టర్స్‌కి ఆ పరిపూర్ణమైనటువంటి కంట్రోల్ ఉన్నంత వరకు వాళ్ళు ఫీల్డ్‌ని ఊపేస్తారు. కంట్రోల్ తప్పుతుంది, తెరమరుగున పడిపోతారు. కానీ ఆ పాతగుర్తుల వల్ల మళ్ళా కొన్నాళ్ళు విలువ ఉంటుంది కాని వాళ్ళకి, ఆ ఊపు ఉండదు. అమితాబచ్చన్‌కి ఆ ఊపులేదు. చిరంజీవికి ఆ ఊపులేదు. ఇది వరకెంత ఊపుండేది?

సాహితీ వేత్తలు - కార్ల్‌మార్క్స్, అతను వ్రాసిన రచనలతో ప్రపంచాన్ని ఓ ఊపు ఊపాడుగా! ఇప్పుడా ఊపు లేదు. అర్థమౌతోంది కదా! ఇవంతా ఎలాంటివి? తెల్ల గుర్రం మీద ఎక్కారు, కంట్రోల్ ఉంది. కానీ కొంత కాలం వరకే.

ఈ 5 విభాగాల్ని మనం 5 ప్రాణాలతో (ప్రాణ, అపాన, సమాన, ఉదాన, వ్యానములు అనే 5 ప్రాణవాయువులతో) పోల్చవచ్చు.

సమానము - <u>సక్సెస్‌ఫుల్ బిజినెస్‌మెన్</u>. వాళ్ళు బేలన్స్ చేస్తూవుంటారు. ఇటు కామన్ మేన్‌కీ అందించేస్తూవుంటారు, అటు పెద్దవాళ్ళకీ అందచేస్తూవుంటారు.

వ్యానము - <u>సాహితీవేత్తలు</u>. వాళ్ళు వ్రాసిన రచనలు అలా వ్యాపనం చెందుతూవుంటాయి. ఎవరైనా చదవొచ్చు, కంట్రోలేం లేదుకదా! అంచేత వ్యానము.

అపానము - <u>సైంటిస్ట్‌లు</u>. అంతరిక్షంలో ఉన్న సత్యాలను పదార్థంలోకి దింపుతారు. పదార్థానికి క్రొత్త రూపకల్పన చేస్తారు. అంటే క్రిందకి దింపుతారు కదా - అపానము. ఆ ఛాంక్, రిలేటివ్ టీమ్! అంచేత సైంటిస్ట్‌లు అపానము.

ప్రాణము - <u>అభినేతలు</u>. ఏ రోల్‌కైనా ప్రాణం పోయగలరు వాళ్ళు. ఆ మాటే వాడతాం కదా! కళాకారులు ప్రాణము. దేనికైనా ప్రాణం పోయగలరు.

**ఇంక మిగిలింది ఏమిటి?**

ఉదానము - <u>పొలిటీషియన్స్</u> ఏం చేస్తారు, అందర్నీ పైకి లేపుతారు. "ఇంకేం ఉంది, మీరెవరూ దరిద్రంలో ఉండరు, గరీబీ హఠావో. ఇది చేసేస్తాం, అది చేసేస్తాం!". చేయటానికి పాపం ప్రయత్నం కూడా చేస్తారు. ప్రతిసారి వాళ్ళని క్రిటిసైజ్ చెయ్యటం చాలా తప్పు.

అంటే వాళ్ళు ఏమిటి? ఉదాన వాయువు. పైకి లేపటానికి ట్రై చేస్తూవుంటారు.

❋ ఇవి మన శరీరంలో ఉన్న 5 గుర్రాలు, 5 శక్తులు. ఇవి తెల్లని గుర్రాలు.

**అంటే ఏమిటి?**

శ్రీ వ్యక్తిగతమైన కోరిక ఉంటే, రంగు ఉన్న గుర్రాలు. వ్యక్తిగతమైనటువంటి కోరిక లేకపోతే తెల్లని గుర్రాలు.

సాధకుడు గుఱ్ఱాల మీద ఎక్కుతాడు. అంటే ఈ 5 ప్రాణాల మీద ఎక్కుతాడు.

- కానీ ఈ 5 ప్రాణాలను మీరు వశం చేసుకోవాలి అంటే,
- -- 5 యమాలు, 5 నియమాలు మీకు పరిపూర్ణముగా ఉంటే తప్ప మీరు ఆ గుఱ్ఱాన్ని ఎక్కలేరు.

మీ చేతిలో కళ్ళెం లేదనుకోండి, గుఱ్ఱం ఎక్కి, ఏం చేస్తాం?

అంచేత ఈ 5 కళ్ళాలు ఉండాలి.

- ❀ అహింస, సత్యము, అస్తేయము, అపరిగ్రహము, బ్రహ్మచర్యము. ఇవేంటి? (యమాలు) తాళ్ళు.
- -- కళ్ళానికి ఏం ఉంటుంది, నోట్లో పెట్టె లాగే ఇనుపది ఉంటుంది కదా, అదేమిటంటే నియమాలు.

  శుచి, సంతోషము, స్వాధ్యాయము, తపస్సు, ఈశ్వర ప్రణిధానము.
- అంచేత ఇవి ఎక్కడెక్కడ నేర్పబడుతూ వుంటాయో, అక్కడక్కడ అవతార మూర్తి యొక్క ప్రాకాట్యము ఉన్నది అని అర్థం.
- -- ఇది తప్ప మిగతా వేమైనా ఉంటే, అవతారమూర్తి లేడక్కడ.

కానీ దానికి సరిపోయేవి కావచ్చు. ఇలాంటి వాళ్ళు భోంచేయాలికదా! వాళ్ళకి ఆహారం ఇస్తున్నవాడు అవతారమూర్తి పనులకి సహాయం చేస్తున్నట్లే.

అంచేత ప్రతిదానికీ మీరు అప్ అండ్ లో పెట్టుకోకండి. అవతారమూర్తిని ఎలా గుర్తించాలో మీరు పాయింట్ అర్థమౌతోందా! అంచేత ఈ 5 కళ్ళాలు - యమ, నియమాలు చాలా ఇంపార్టెంట్.

- ❀ కానీ యమ, నియమాలతో సరిపోదు. యమ, నియమాల తరవాత మీకు ప్రాణాయామం కావాలి.
- -- కానీ ప్రాణాయామం కావాలి అంటే ఆసనం కావాలి.

స్థిర సుఖం ఇతి ఆసనం

గుఱ్ఱం మీద నువ్వు స్థిరంగా కూర్చోలేవనుకో, అది అలా అనగానే నువ్వు క్రింద పడ్డావనుకో, ఇంక నువ్వేం స్వారీ చేస్తావు?

అంచేత, దాని మీద స్థిరంగా కూర్చోగలగటం నేర్చుకోవాలి.

నువ్వు స్థిరంగా కూర్చోవు. కాని గుఱ్ఱం మీద స్థిరంగా కూర్చోగలగాలనే మాట వాడుతున్నాంకదా! అలాగ నువ్వేం బిగుసుకుపోవు. కానీ సుఖంగా ఎలా ఉండగలవు? నువ్వు నిరంతరం మార్చుకుంటూ ఉండాలి.

**మార్చుకుంటూ ఏం చెయ్యాలి?**

ఈ ప్రాణశక్తులు ఉన్నాయే, ఐదు గుఱ్ఱాలు. వీటిని కంట్రోల్ చేసుకోవాలి.

**ఇంతా కంట్రోల్ చేస్తే ఏమైందంట,**

❀ నీ శరీరము ఏ విధమైన కోరికలూ లేకుండా మనస్సు యొక్క ఆధీనంలో ఉండి, ఆ కల్కి అవతారం యొక్క పని చేయడానికి సంసిద్ధత చూపిస్తుంది. అంతే, యూ ఆర్ రెడీ.

-- ఆ తరవాత ఆయనగారు రావాలి.

ఇంజన్ స్టార్ట్ చేశావు,
అంతా బాగానే ఉంది.

**ఇంక ఆయన ఎప్పుడు వస్తాడు?**

ఖడ్గం చేతిలో ఉంటే.

**ఖడ్గం అంటే ఏంటి?**

జ్ఞానము. నాలెడ్జ్.

శ్రీ అంచేత ముందు ఈ జ్ఞాన సంపాదన కావాలి.

❀ జ్ఞాన సంపాదన ఉండి శరీరం పని చేయకపోయినా వేస్ట్.

-- మనను పనిచెయ్యక పోయినా వేస్ట్.

-- ఇవన్నీ పనిచేస్తూ జ్ఞానం లేకపోయినా వేస్ట్.

ఈ అవధూతలు, చాలా మంది యోగులు, వాళ్ళకి ఈ అవతార ప్రాకాట్య జ్ఞానం లేదు.

వాళ్ళు చాలా గొప్పవాళ్ళు. వాళ్ళతో మనం ఎక్కడ పోల్చుకుంటాం మనల్ని? కానీ వాళ్ళ దగ్గర ఉన్న ఆరా ఉంటుందిగా, పవిత్రత ఉందిగా - నిప్పు ఉందిగా, అంటించుకోవచ్చు. అంచేత వాళ్ళెవరూ పనికిరారు అనటం లేదు నేను. ఆ భావన అర్థం చేసుకోండి. కల్కి అవతారం ఎలా పనిచేస్తుంది?

ఇప్పుడు మీకు అర్థమైందిగా కల్కి అవతారం ఎలా పనిచేస్తుందీ.

**అంటే ఏమిటి?**

మొట్టమొదట ఆలోచనలలో
మార్పురావాలి.

చివరికి అక్కడికే వెళతాం.
అదీ మీరు గుర్తించవలసింది.

శ్రీ ఎవడు ఆ అవతారం అంటే,

-- ఈ మాట స్పష్టంగా బల్లగుద్ది చెప్పగల్గుతూ ఉండివుండాలి వాడు.

"నేను మీ ఆలోచనలు మార్చటానికి వచ్చేను తప్ప, మీ కోరికలు తీర్చటానికి రాలేదు."

నువ్వు మారాలి తప్ప, నువ్వు చెప్పినట్టు ఆయన మారిపోతే, ఇంక ఆయనేం అవతారం? నువ్వు అవతారం. ఎంచేతంటే, నువ్వు కంట్రోల్ చేస్తున్నావు ఆయనని. మన పిచ్చి అలా ఉంటుంది.

శ్రీ నువ్వు అడుక్కుంటున్నావు ఆయనని, ఓ.కె. అడుక్కో!

-- నేను నా భక్తితో ఆయనని కట్టిపడేశాను అనే మాట తెచ్చుకోకు.

ఆయన ప్రేమతో అనొచ్చు, "నేను కట్టుబడిపోయా"నని.

తాతని గుఱ్ఱం కమ్మంటాడు మనవడు. తాతని కట్టేశానంటే? కట్టేశానన్నా తాత ఒప్పుకుంటాడు. కానీ కరెక్టా అది?

అంచేత చాలా జాగ్రత్తగా అవగాహన చేసుకుని, ఇప్పుడు నేను చెప్పింది మీరు మథించుకోండి.

**గురుసత్తాయే కల్కి అవతారము.**
**వేరే కల్కి అవతారము లేదు.**

- అనేక మంది గురువుల రూపంలో కల్కి అవతారం వచ్చేసింది.
- మీరు ఏదైనా చేయగలిగితే, ఆ కల్కి అవతారానికి సహాయపడండి.

***ఏ విధంగా సహాయపడాలి అంటే,***

- మొట్టమొదట మీరు ధ్యానములో సిద్ధులు అవ్వాలి.
- ఆ ధ్యానము తర్వాత జ్ఞానం ఉండాలి.

ఆ జ్ఞానానికి కావల్సింది సంధ్యావందనం.

- వందనము అంటే కర్మేంద్రియాలు, జ్ఞానేంద్రియాలు యొక్క పరిపూర్ణ సమన్వయంతో చేసే పని. అందుకని దాన్ని సంధ్యావందనము అన్నాం.

వందనము అంటే నమస్కారం కదా! వందనం ఎలా చేస్తాం? కుడిచెయ్యి, ఎడం చెయ్యి కలుపుతాం.

***అంటే అర్థం ఏమిటి?***

నీ జ్ఞానేంద్రియాలు, కర్మేంద్రియాలు కూడా ఎవడికి నువ్వు నమస్కరిస్తున్నావో, వాడికి సమర్పిస్తున్నావు. అంటే, నేను నువ్వు చెప్పింది చేస్తానని, 'కరిష్యే వచనం తవ' అని చెప్తున్నావన్నమాట.

అంచేత గురుసత్తా యొక్క ప్రాకట్యం ఎక్కడ, ఎక్కడ చెప్పబడుతోందో, అక్కడ, అక్కడ ఈ జ్ఞానము ఉన్నది.

ఎక్కడెక్కడ గురువులున్నారో,
ఆ గురువులు అందరూ కూడా
కల్కి అవతారం యొక్క విభిన్న రూపాలే.

భాషలు మారతాయంతే, భావాలు మారవు. క్రైస్ట్ చెప్పింది, 'ఐ యామ్ ద వే' అన్నాడు. నేనే మార్గాన్ని అన్నాడు.

*సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ*
*అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మా శుచః*
(భగీ. 18-౬౬)

సమస్త ధర్మములను విడిచిపెట్టి నన్నొక్కని మాత్రము శరణుపొందుము. నేను సమస్త పాపముల నుండియు నిన్ను విముక్తునిగ జేసెదను.

అని కృష్ణుడు అన్నాడు. క్రైస్ట్‌కి, ఈయనకి ఏమిటి తేడా? ఆయన ఇంగ్లీషులో చెప్పాడు, ఈయన సంస్కృతంలో చెప్పాడు. మనం రెండూ కాకుండా సత్యసాయిబాబా వాళ్ళు తెలుగులో చెప్పారు. మహమ్మద్, ఆయన భాష ఏమిటో, ఉర్దూయో, అరబిక్

ఏమో, ఆ భాష. అంచేత భాషలు కాదు మీరు చూడాల్సింది, భావాలు చూడండి.

మరి ఆ మతస్థులే, ఆ మార్గాన్ని అను సరించేవారే రాంగ్ ట్రాక్‌లోకి వెళుతున్నారు!

**ఏ ఏ ట్రాక్ ఉంటే కరెక్టు?**

శ్రీ అహింస, సత్యం, అస్తేయము, అపరిగ్రహం, బ్రహ్మచర్యం ఉంటే కరెక్ట్.

**ఈ ట్రాక్‌లో ఉన్న వాళ్ళకి ఏముండాలి?**

శ్రీ శుచి, సంతోషము, తపస్సు, స్వాధ్యాయము, ఈశ్వరప్రణిధానం ఉండాలి.

ఇవి టెస్ట్‌లు మీకు. ఇవి ఉంటే మీరు కరెక్ట్ లైన్‌లో ఉన్నారని డిక్లేర్ చేసుకోండి. ఇవి లేవు, రాంగ్ ట్రాక్‌లో ఉన్నారు.

❋ అంచేత కల్కి అవతారం జరిగిపోయినది.

-- ప్రతీ మతప్రవక్తా కూడా కల్కి అవతారము యొక్క విభిన్న రూపాలే.

❋ కల్కి అవతారము అంతరిక్షంలో ఉన్న సమస్త శక్తుల యొక్క సముదాయం.

అందుకే దుర్గావతారంలో భవిష్యత్తు గురించి చెప్పారు. భవిష్యత్తులో "నేను" దుర్గావతారంగా వస్తాను అని చెప్తాడు.

**దుర్గావతారం ఎలా వస్తుంది?**

సకల దేవతా స్వరూపంగా వస్తుంది. అన్ని దేవతలు వాటి వాటి శక్తిని ఇస్తారు.

**ఈ శక్తి ఎక్కడ ఉంటుంది?**

అంతరిక్షంలో ఉంటుంది.

శ్రీ అంచేత మీరు మీ లోపల ఉన్నటు వంటి అంతరిక్షాన్ని పట్టుకోవాలి.

-- ధ్యానము తప్ప దానికి ఇంకొక మార్గం లేదు.

-- అంతరిక్షము అంటేనే అర్థమది, అంతః - లోపల ఉన్నది.

కానీ అది ఒక రోజు, రెండు, మూడు రోజులలో రాదది.

శ్రీ కానీ అసలు ఈ విషయాలు మనం మాట్లాడుకోగల్గుతున్నాము అంటేనే దానికి తగిన సామర్థ్యం మనకి అనేక జన్మల బట్టి ఉండివుంటుంది.

-- లేకపోతే మీరు వినరు.

**ఎందుకు ఈ మాటలు వింటున్నారు మీరు?**

సామర్థ్యము ఉంది.

శ్రీ కానీ దిశ కరెక్ట్ చేసుకోండి.
ఇప్పటికే చాలా లేటయిపోతోంది.

❋ ఈ గురుపరంపర గురించి మనం చూసుకుంటూ ఉంటే,

-- అవతార ప్రాక్రాట్యము క్రైస్ట్ దగ్గర నుంచి ఉందనుకోవచ్చు.

ఇన్‌డైరెక్ట్‌గానో, డైరెక్ట్‌గానో నూతన యుగావతరణ క్రైస్ట్ నుంచేగా మనం లెక్క

పెట్టుకుంటున్నాం. నువ్వు ఏదైనా కబుర్లు చెప్పుకో, నీ మనస్సు పీకుతుంది తప్ప, యాక్చువల్‌గా నువ్వు ఏం చెప్పినా 2001లో ఉన్నాను అంటావు తప్ప, ఇంకో భాష చెపితే మీకూ అర్థంకాదు, నాకూ అర్థంకాదు. కదా!

శ్రీ అంచేత మతమౌఢ్యాలు వదిలేయండి. ముందు మనం వదులుకోవాలి.

-- కానీ మతమౌఢ్యాలు వదులుకోమన్నానుకాని, ఆచరణలు మార్చుకోమన లేదు. ఆచరణలు మార్చుకోవద్దు.

ఈ భావన మీకు అర్థమౌతోంది కదా చాలా స్పష్టంగా.

**అంచేత కల్కి అవతారము అంటే ఏమిటి?**

గురుసత్తా

❀ ఆ గురుసత్తా యొక్క కామన్‌ఫేక్టర్ అందరిలోనూ ఉంటుంది.

ఆ కామన్‌ఫేక్టర్ పట్టుకోవటానికి కావల్సినటువంటి సాధనలు, ఆ విధానాలు, అవి ఎక్కడ నేర్పబడుతున్నాయో, వాటిని తప్ప మేము మిగతావి నేర్చుకుంటాము అంటే మీరు రాంగ్‌ట్రాక్‌లో ఉంటారు.

అంచేత మేడమ్ బ్లావెట్స్కీ దగ్గర్నుంచీ కూడా, అన్ని మతాలనూ కలిపేసి,

ఏకమ్ సత్‌విప్రా బహుధా వదంతి

'ఒకే సత్యాన్ని' తెలిసున్న వాళ్ళు అనేక రకాలుగా చెప్తారు. అంచేత నువ్వు విధానాన్ని మార్చుకోవక్కర్లేదు.

❀ నీ శరీరం ఆల్‌రెడీ ఏ విధానంలో పుట్టి ఉన్నదో, ఆ విధానము నీకు చాలా మంచిది అని ఎవరు నిర్ణయించారు?

-- ప్రకృతి నిర్ణయించింది.

-- దాన్ని ఎందుకు మార్చుకోవడం పిచ్చి వాళ్ళలాగ. అది మార్చుకోవక్కర్లేదు.

శ్రీ నువ్వు ఆచరించే విధానంలో ఉన్న కల్కి అవతారం యొక్క లక్షణాలను గుర్తించి, ఆ కల్కి అవతార లక్షణాలకి అనుగుణ్యంగా కనుక జీవించగలిగితే,

-- మీరు ఈ క్షణము నుంచీ ఆ అవతార మూర్తి యొక్క సహాయకులు.

మీరు దీనికి విరుద్ధంగా ఏం చేసినా అది తప్పే. ఎంత అద్భుతమైన పని చేసినా అది తప్పే.

భీష్ముడు తప్పు, ద్రోణాచార్యుడు తప్పే, జయద్రధుడు తప్పు, కర్ణుడు కూడా తప్పే. ఎంచేత కర్ణుడు తప్పే?

అర్జునుడితో సమానంగా యుద్ధం చేసేవాడిని భీష్ముడులాంటివాడు మహారథుడు అనడు, అర్ధరథుడు అంటాడు.

**ఎంచేత అర్ధరథుడు?**

ఇంకా వ్యక్తిగతమైనటువంటి ఫీలింగ్స్ ఉన్నాయి.

అంచేత, మహారథుడు స్థితిలో ఉండ వలసినవాడు హాఫ్ అయిపోయాడు. వ్యక్తి గతమైన కాంక్ష, ద్వేషం ఉంది.

శ్రీ వ్యక్తిగతమైన దానితో ఏది చేసినా, ఎంత గొప్ప పని చేసినా అది తప్పే.

-- ఇలా వ్యక్తిగతమైనటువంటి పని చేయకుండా ఉండటానికి ధ్యానస్థితి చాలా అవసరం.

**ఆ ధ్యానస్థితి ఎప్పుడు ఉండాలి?**

24 గంటలూ మీరు ధ్యానస్థితిలో ఉండాలి. 24 అవర్స్.

నిరంతరము నేను నా గురువునే చూస్తూ 12 ఏళ్ళు ఉన్నాను అంటాడు శిరిడీ సాయి. ఆ స్థితిలో ఉండండి.

**ఎవరా గురువు?**

నీలో ఉన్నటువంటి ఆ పరమ శాంతస్థితి. అదే కల్కి అవతారం.

ఆ పరమ శాంత స్థితి ఉండే, అది ప్రకటీకరింపబడాలి.

అది ప్రకటీకరింపబడటానికి కావలసి నటువంటి విధి విధానాలు మనం మెల్లిమెల్లిగా మాట్లాడుకున్నా, అవగాహన చేసుకోవాల్సింది ఏమిటంటే,

శ్రీ మానవ శరీరధారి అయినటువంటి ప్రతి వ్యక్తీ కూడా కల్కి అవతారానికి సహాయపడగలడు.

కల్కి అవతారము గురుపరంపరగా ఆవిర్భవించి ఉన్నది.

ఆ గురు పరంపరని మనం మళ్ళీ గుర్తుంచుకోవాలి. రామావతారం వరకూ దేవతా శక్తుల గురించి మాట్లాడతాం మనం. రాముడు వరకూ దేవతలులాగ ట్రీట్ చేస్తాం. కానీ కృష్ణుడు వచ్చేసరికల్లా ఏమవుతోంది, అవతారంతో పాటు గురుతత్వం వస్తోంది. చివరికి మిగిలేది ఈ గురుతత్వమే.

గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీగురవేనమః

ఇదే కల్కి అవతారం అంటే.
గురువే కల్కి అవతారము.

❋ అంధకారాన్ని పోగొట్టేటటువంటి, కలిని పోగొట్టేటటువంటి అవతారము.

-- అంధకారము అన్నా, కలి అన్నా ఒకటే.

**గురువు అంటే అర్థం ఏమిటి?**

అంధకారాన్ని పోగొట్టేవాడని పేరులోనే తెలుస్తోంది. అంచేత ఆ గురుతత్వం యొక్క తాత్వికతను అర్థం చేసుకొని, గురుసత్తా యొక్క కోరిక అర్థం చేసుకోవాలంటే,

మీరు ఆ నిరంతర మౌనంలో ఉంటూ, అత్యంత సక్రియంగా ఉండాలి.

మళ్ళీ పేరడాక్స్.

**ఒక ప్రక్క ఏం చెప్తున్నాను?**

పూర్తి మౌనంలో ఉండాలి.

**కాని బయట ఏం ఉండాలి?**

పరిపూర్ణ సక్రియత ఉండాలి.
ఈ రెండింటి కాంబినేషను ఉండాలి.

గుర్రం ఫాస్ట్‌గా వెళుతూవుంటుంది,
కూర్చున్నవాడు స్థిరంగా ఉంటాడు.

కదా! వాడు స్థిరంగా లేకపోతే గుర్రం మీద నుంచి పడతాడు. కాంబినేషను, అది అద్భుతమైనటువంటి పిక్చరైజేషను.

❀ ఆ మానసికస్థితి కల్కి అనుగ్రహం వల్ల గురుసత్తా అనుగ్రహం వల్ల మనందరికీ కలిగి తీరాలి అని ఆశిస్తూ,

-- దీనిని ఆచరణలో పెట్టుకోండి.

ఇంక ఇలా అనేకసార్లు మనం చెప్పుకుంటే సరిపోదు. ఆర్గనైజేషనే దెబ్బతింటోంది. గురుసత్తా ఆర్గనైజేషను కావాలి. ఈ విధి ప్రతివ్యక్తికి చెప్పి, వ్యక్తిగతమైన సాధన కలిసి పనిచేయటానికి అడ్డు రాకూడదు.

నువ్వు కారులో వచ్చావు, నేను నడిచి వచ్చా ఆఫీసుకి, ఆఫీసులో కలిసి పనిచేస్తాం. కానీ నువ్వు ఏ మతం పాటిస్తున్నావో, అది అర్థంకి అయిపోతోంది ఇప్పుడు.

❀ ఈ యోగసాధనలూ ఇవంతా కూడా గురువు యొక్క ప్రణాళికకి అనుగుణ్యంగా పనిచెయ్యటానికి కావలసిన ఉపకరణంగా మన శరీరం, మనస్సు, బుద్ధి మారటానికి చేయాలి.

-- అది నువ్వు దేనితో అయినా మార్చుకో.
అది ఇంపార్టెంట్ కాదు.
ఇంపార్టెంట్ ఏమిటి, నీ శరీరము ఆ గురుప్రణాళికకి ఉపయోగపడాలి.

మీరు సాధనలు చేస్తూ కూర్చుని, గొప్పగా సాధనలు చేస్తున్నాం అంటే, ఇంట్లో ఉన్నారు అని అర్థం. మీరు ఆఫీసుకి వెళ్ళలేదు. మీ శరీరాన్ని మీరు తయారుచేసుకుంటున్నారు.

**కాని ఇప్పుడు మీకు క్లైత్రగా ఛాన్స్ ఏమిచ్చారు?**

శ్రీ మీరు పరిపూర్ణత చెందకపోయినా,
-- పార్ట్‌టైమ్ జాబ్‌లాగ, పార్ట్‌టైమ్‌గా మీరు గురువుకి సమర్పణ చేసుకున్నా చాలు.

**ఏం సమర్పణ చేసుకోవాలి?**

తనువు, మనస్సు, ధనము, పార్షియల్లీ. పూర్తిగా ఇవ్వొద్దు.

**దాన్నే ఏం చెప్పుకుంటూ ఉంటాం మనం,**

అంశదానము, సమయదానము అని చెప్పుకుంటూ ఉంటాం. దీన్ని మెల్లిమెల్లిగా డిస్కస్ చేసుకుందాం.


కానీ అవతార ప్రక్రియ, గురువే అవతారము, అంధకారాన్ని పారగొట్టుకోవటమే కల్కి అవతారము యొక్క ఉద్దేశ్యము అన్నది అర్థమైందికదా!

స్వస్తి

❀✱❀

# గురు పరంపరే కల్కి అవతారము

(10.3.2001 రాత్రి 7.00 నుండి 8.00 గంటల వరకు సప్తఋషి ఆశ్రమం, గుంటూరులో డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారు ఇచ్చిన ఉపన్యాసము)



- భవిష్య వాణులలో చెప్పిన ఆ కీలకమైన కాలం ఈనాటిదే
- నోస్ట్రడామస్ చెప్పిన జోస్యం భారతదేశం గురించే
- ఆత్మజ్ఞానము అంటే సర్వస్వమూ సమర్పిస్తే వచ్చేది
- భగవంతుడు కావాలి అంటే సర్వస్వమూ ఇచ్చేయాల్సిందే
- ఇప్పుడు కూడా రాకపోతే అసలు కల్కి అవతారమే అక్కర్లేదు
- నీ క్రింది వాళ్ళకి హెల్ప్ చేస్తేనే పై నుంచి నీకు చేయి అందిస్తారు
- ఆధ్యాత్మికతలో బాధలు రావు, పోతాయి
- ఈ కల్పాంతం అయితే తప్ప మళ్ళీ ఈ ఛాన్స్ రాదు
- అనేక శరీరాలతో రావడమే కల్కి అవతారపు విశిష్టత
- అనేక జన్మలుగా గురువుని మోసగిస్తూనే వచ్చాం
- నీ రాయి కూడా పడి అవతారమూర్తిని చంపకుండా ఉంటే చాలు

ఓం ............ ఓం ............ ఓం ............

గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీగురవేనమః

అఖండమండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్
తత్పదం దర్శితంయేన తస్మై శ్రీగురవేనమః

రాముడి యొక్క చరిత్ర, కృష్ణుడు యొక్క చరిత్ర, మహానుభావుల యొక్క చరిత్ర చదివినప్పుడు, కచ్చితంగా ఎప్పుడో అప్పుడు మన మనస్సుల్లో ఆ కాలంలో కూడా మనం ఉండి ఉంటే ఎంత బావుండేది అనిపిస్తుంది.

**ఆ భావన యొక్క అంతరార్థం ఏమిటి?**

రాముడి పనిలో కోతులు, ఎలుగు బంట్లు, రాళ్ళు, రప్పలు సహాయపడినట్లుగా, కృష్ణుడి యొక్క కార్యక్రమంలో గోప బాలకులు సహాయ పడినట్లుగా మనము కూడా అప్పుడు ఉండి ఉంటే వాళ్ళవలె ప్రవర్తించి ఉండే వాళ్ళంకదా, అతి దగ్గిరగా ఆ అవతార మూర్తులను, ఆ గురుమూర్తులను దర్శించి ఉండేవాళ్ళం కదా అనిపిస్తూ ఉంటుంది.

శ్రీ మనం ఇప్పుడు జీవించి ఉన్నటువంటి పరిస్థితులు మళ్ళీ ఒక అవతారమూర్తి యొక్క రాక కోసం ఎదురు చూస్తున్నాయి అన్న దాంట్లో ఎవరికీ సందేహం లేదు.

**వచ్చిన గొడవ ఏమిటంటే,**

ఎప్పుడో ప్రింటైనటువంటి ఆ పుస్తకాలలో, ఆ పురాణాలలో, ఆ ఆస్ట్రాలజర్స్ యొక్క భవిష్యవాణిలో అది భవిష్యత్ కాలంగా వర్ణింపబడింది.

ఎలిస్-ఏ బెయిలీ రచన ఏదైనా చదివామనుకోండి, జ్వాలాకూల్ మహర్షి రచన ఏదైనా చదివామనుకోండి, బ్లావెట్స్కీ రచన ఏదైనా చదివామనుకోండి, రమణ మహర్షి చెప్పినటువంటి సూక్తులు ఏదైనా చదివామనుకోండి, శిరిడీసాయి చెప్పింది ఏదైనా చదివామనుకోండి, ఇప్పుడు ఉన్న సంఘటన ఆయన ఎలా చెప్పి ఉంటాడు?

- భవిష్యత్ కాలంగా చెప్పి ఉంటాడు.
- -- జరిగిన సంఘటనగా చెప్పడు, జరగబోయే సంఘటనగా చెప్తాడు.

ఆ పుస్తకాలు మాత్రమే చదివి, దానిని మనము ఈనాటి పరిస్థితులకి అన్వయించుకోగలిగితే మనకో సందేహం రావాలి.

ఆ అవతారమూర్తి యొక్క అవతరణ
జరిగిపోయినదేమో !

భౌతికంగా మన మధ్యనే ఉన్నాడేమో!!!

**ఎందువల్ల?**

మీరు భవిష్య పురాణంలాంటి పుస్తకాలు తీయండి. భారతదేశము ఉన్నది అని తెలియనటువంటి నాస్ట్రడామస్ అనే ఒక వ్యక్తి, 1555లో ఈనాడు జరుగుతోన్న, జరగబోతోన్న సంఘటనలు గురించి చెప్పాడు.

ఆ జోస్యములు అవీ చెప్పిన కాలం ఎప్పుడంటే సుమారు 500 సంవత్సరముల క్రిందట. అప్పుడు ఈ ఇంటర్‌నెట్‌లు, కరెంటులు అవీ ఏం లేవు. ఆయనకి భారతదేశం ఉందని కూడా తెలియదు. కానీ భారతదేశం లాంటి ఒక దేశం గురించి చాలా స్పష్టంగా ఆయన ఒక ప్రిడిక్షన్ ఇచ్చాడు.

- "మూడు వైపులా సముద్రము ఉండి,
- -- గురువారము చాలా ప్రముఖమైన దినంగా కలిగిన ఒక దేశము,
- -- ప్రపంచ విఖ్యాతి గాంచగల వ్యక్తుల సమూహంగా రూపొందుతుంది" అన్నాడాయన.

భారతదేశము తప్ప మిగతా ఏ
దేశమైనా దీనికి సరిపోతుందా?
ఆలోచించండి!

ఒక ఉదాహరణ ఇస్తున్నాను అంతే. ఎంచేతంటే, ఉదాహరణలు కాదు ఇక్కడ కావలసింది, నేను చెప్పినటువంటి దాన్ని అర్థం చేసుకోండి.

**1555 లో ఆయనేం చెప్పాడు?**

భవిష్యవాణి చెప్తాడు.

అదే మళ్ళా ఇప్పుడు మీరు కంఠతా పట్టి భవిష్యవాణిగా చదివారనుకోండి, ఇంకొన్నాళ్ళు పోతే అది భూతవాణిగా మారుతుంది. పాస్ట్ టెన్స్‌గా మారుతుంది. అయినా మీరు దాన్ని భవిష్యవాణిగానే చదువుతారు.

ఎంచేత? పుస్తకం అప్పటిది.

ఈనాటి దేశ కాల పరిస్థితులు, ప్రపంచం యొక్క పరిస్థితులు ఎలాంటివి అంటే, ఛద్మ వేషధారిణః అనే ఓ అద్భుతమైన పదం గురుదేవులు వాడుతూ ఉంటారు. రామరక్షా స్తోత్రంలోంచి తీసుకోబడిన పదం అది.

- ఛద్మ వేషధారిణః ఛద్మం అంటే తెలుసుకదా, మోసం. ప్రతీచోటా మోసం.
- -- <u>ఆధ్యాత్మిక జగత్తులో కూడా మోసమే.</u>

మోసము యొక్క పరాకాష్ఠ మీకు ఎలా తెలుస్తుంది? భగవంతుడి దగ్గర ఉన్న పూజారి ఎలా ఉండాలి అనేటటువంటి ఒక క్వశ్చన్ మార్కుకి ఆన్సర్ ఏమిటి అంటే, ట్రస్టీ వచ్చినా, ట్రస్టీ అంటే ఆ దేవాలయాన్ని కట్టి ఇచ్చిన జమీందారు వచ్చి కూర్చుంటే, సాచి లెంపకాయ కొట్టగలగాలి వాడిని.

ఎవడైనా అలాంటి ఉదాహరణ ఇచ్చాడా! నాకు తెలిసి ఒక్కడే ఉన్నాడు. ఇంకొక ఉదాహరణ లేదు. పూజారి అలా ఉండాలి. మరి ఇప్పుడున్న పూజారో!

నాకు బాగా గుర్తు. ఇక్కడ ఒకసారి ఒక ప్రచార కార్యక్రమంలో రేపల్లె వైపు వెళ్ళాం. అడవులదీవికి ముందు ఎక్కడో ఒక చోట కూర్చుంటే, ఉండండి ట్రస్టీ రావాలి అన్నారు. "ఉండండి, కూర్చోండి మీరు!"

దేవాలయం ఉంది, పూజారి వచ్చాడు. మేం వచ్చింది దేవాలయంలో యజ్ఞం చేయించటానికి. ఎవరు రావాలి? ట్రస్టీగారు రావాలి. ఇంతకంటే ధర్మవేషధారులు ఎక్కడైనా ఉంటారా?

- శ్రీ చాలా నిష్పక్షపాతంగా, ప్రఖరప్రజ్ఞ - ఒక కత్తిలాంటి పదునుతో మీరు వివేచన చేసుకోలేకపోతే, ఆధ్యాత్మిక జీవితానికి తగరు.
- -- మొహమాటాలు పనికిరావు.

వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఎవరికి ప్రాముఖ్యత? ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌కి. వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఎవరికి ప్రాముఖ్యత ఉండాలి? వెంకటేశ్వరస్వామికి ప్రాముఖ్యత ఇవ్వాలి. పాపం ఆయనకి నిద్రపోవడానికి టైమివ్వరు. వీళ్ళందరూ నిద్రపోతారు. ప్రభాతసేవ అంటారు, పవళింపు సేవ అంటారు. ఈ సేవల అంతరార్థం ఏమిటో నాకు ఇప్పటికీ అర్థం కాలేదు. లేకపోతే ఆ సేవలు ఎత్తేయండి.

పాపం ఆయన నిద్రకి మనం ఇచ్చే టైమ్ అరగంట. వెంకటేశ్వరస్వామి కనుక, దమ్మున్నవాడు కనుక లాక్కొస్తున్నాడు.

- ❋ అంచేత పూజారి అంటే, నాకు తెలిసిన సంస్కృతంలో ఒక చిత్రమైన అర్థం వస్తుంది. పూజకి అరి అని. నాకు తెలిసిన సంస్కృతం అది.
- శ్రీ అలాంటి పరిస్థితులు ఎప్పుడు ఉంటాయో, అప్పుడు కల్కి అవతారం జరుగుతుంది అని.

ఇంత ఉదాహరణ ఇచ్చింది అందుకు నేను.

### ఇంకా అలాంటి పరిస్థితులు రాలేదు అని అనుమానమా మీకు?

అవతారం ఎప్పుడు వస్తుందో తెలుసుకోవటానికి కొన్ని కొండ గుర్తులు ఉన్నాయి.

గుంటూరు వచ్చింది, దత్తపురి వచ్చింది అంటే రోడ్లు ఎలా ఉండాలి? గుంటలొచ్చి మీరు ఎగిరెగిరి పడుతున్నా గుంటూరు రాలేదనుకుంటే నేనేం చేస్తాను?

అలాగ, దేవాలయాలలో భగవంతుడి గురించి ఒక్క మాటైనా మీరు వింటున్నారా, లేకపోతే ఆడుకున్నే వాళ్ళందరూ అక్కడ

చేరారా? ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా దగ్గర నుంచి, రోడ్డుమీద కూర్చున్నటువంటి అడుక్కునే వాళ్ళందరూ అడుక్కునే వాళ్ళే అక్కడ.

ప్రఖర ప్రజ్ఞ యొక్క ఉపయోగం ఉపయోగించాలి మీరు. మొహమాటపడితే మరి కష్టం. మీరు గుర్తించలేరు. అందరూ అడుక్కునే వాళ్ళేగా!

శ్రీ దేవుడి దగ్గరికి వెళ్ళి దేవత్వాన్ని కోరిన వాడు ఒక్కడు ఉన్నాడా?

శిరిడీ సాయి చరిత్రలో అన్నీ ఆయన అద్భుతాలే. సాయి దగ్గరికి ఆత్మజ్ఞానం కోసం వచ్చినవాడి ఒకడి కథ ఉంది. కాని వాడు భలేవాడు దొరికాడు. జేబులో డబ్బులు ఉన్నాయి, కోటీశ్వరుడు. బాబాకి 5 రూపాయలు కావలసి వచ్చింది.

**తమాషా ఏమిటి,**

శిరిడీలో బాబాకి ఆ రోజు 5 రూపాయలు పుట్టలేదు. ఎంత మందిని పంపించాడో! ఎవరి దగ్గరా లేదు.

వీడి దగ్గర ఉంది, ఇవ్వడు.

***వాం ఏం కావాలి వాడికి?***

ఆత్మజ్ఞానం.

***హౌ ఈజ్ ఇట్ పాజిబుల్?***

శ్రీ ఆత్మజ్ఞానము అంటే, సర్వస్వమూ సమర్పిస్తే వచ్చేది అనేది అర్థం కావటంలేదు.

రూపాయి పావలాతో కొనుక్కుంటాం అంటారు. 10 పైసలు వేస్తాం అంటారు. నేనూ అలాంటి బడుద్దాయినే. హై బి.పి, షుగర్ ఉన్నాయికదా, తిండి మానేస్తే వెయిట్ తగ్గుతాననుకున్నాను.

శ్రీ అనేక భ్రమలలో అదొక పిచ్చి భ్రమ. ఎవరూ నమ్మబాకండి దాన్ని.

నేను, ఎ.ఎమ్.సిలో.[1] 3 రోజులు తిండి మానేశాను. నేను మానలేదు, వాళ్ళు పెడతాం, పెడతామని పెట్టలేదు. మళ్ళా నేను మానేశాననుకునేరు. ఇదిగో పెడుతున్నాం, అదిగో పెడుతున్నాం అన్నారు. రాదు. సరే ఏదో 3 రోజులు గడిపేశాను. నేనేం చెప్పానో, నా బాధ ఏంటో ఎ.ఎమ్.సి. చేసిన వాళ్ళకి తెలుస్తుంది.

ఎ.ఎమ్.సి. కేంప్‌కి చిన్న జియ్యర్ స్వామి యొక్క తాతగారి ఊరు, తెనాలి దగ్గర ఉంది. అక్కడికెళ్ళాం. 3 రోజులు ఉన్నాను. క్రిందన రామాలయం ఉంది. మెట్లు దిగుతూ 100 రూపాయలు వేద్దాం అనుకున్నాను. క్రిందకి దిగేసరికి అది 10 రూపాయలుగా మారిపోయింది. ఇంకాస్త లేటైతే రూపాయిగా మారిపోతుందేమో అని భయపడి 10 రూపాయలే వేశాను. వంద ఏం వెయ్యలేదు.

---

1. సిద్ధ సమాధి యోగా (ఎస్.ఎస్.వై) వారు నిర్వహించే కేంప్.

ఆధ్యాత్మికతలో వచ్చిన విచిత్రమైన టువంటి రోగము!

- భగవంతుడు నీకు కావాలి అనుకుంటే,
  గురువు నీకు కావాలి అనుకుంటే,
  ఒకే ఒక మార్గం,
  సర్వస్వం ఇచ్చేయాలి.
  ఇంత మధ్య బేరాలు లేవు.

**బేరాలేం లేవు అక్కడ. ఫిక్స్‌డ్ ప్రైస్!**

"పోనీలెండి మా ఫ్యామిలీలో అందరం కలిసి సమర్పణ చేస్తాం. ఒకడిని వదిలేయండి మీరు."

ఎలా దిగజారిపోయిందో, మెజరింగ్ రాడ్, మాపదండాలు, ఆధ్యాత్మికత యొక్క మాపదండాలు,

- కల్కి అవతారము ఇప్పుడు కూడా రాక పోతే, ఇంక ఇంతకంటే క్రిందకి మీరు దిగలేరు. వచ్చిన పెద్ద గొడవ అది.

**దిగ చూపించండి ఆధ్యాత్మికతలో ఇంతకంటే డౌన్ ఫాల్?**

'నేను ఏమీ ఇవ్వకుండా,
అన్నీ నాకు వచ్చేయాలి!"

**ఇంకా తమాషా ఏమిటీ,**

"ఆధ్యాత్మిక జగత్తులో ఇవ్వాలా?" అనే ప్రశ్న వస్తోంది.

మూడేళ్ళ క్రిందట కొంత మంది పిల్లలు మాట్లాడుకుంటున్నారు. నాకు తెలిసున్న కుటుంబంలోనే. ఏదో కారణం వలన వాళ్ళ ఇంటికి వెళ్ళాను. వాళ్ళమ్మాయి ఎంసెట్ పరీక్ష వ్రాసింది, ఇంకొక గ్రూప్ ఆఫ స్టూడెంట్స్ ఎంసెట్ పరీక్ష వ్రాసి ర్యాంక్ తెచ్చుకున్న వాళ్ళతో మాట్లాడుతోంది. ఈ అమ్మాయికి కూడా ర్యాంక్ వచ్చింది.

ఎంసెట్‌లో మూడేళ్ళ క్రిందట ర్యాంక్ వచ్చింది అంటే, నేచురల్‌గా వాళ్ళు చాలా గొప్పగా ఫీలవుతున్నారు. అందులో ఒకామె "నేను సాయి భక్తురాలిని, సాయి అనుగ్రహం వల్ల వచ్చింది!" సరే, వాళ్ళ వాళ్ళ భాషలో వాళ్ళు కూడా మేమూ సాయిని నమ్ముతాం. అన్నారు.

నాకు తోచక "ఏ సాయి?" అని అడిగాను.

"శిరిడీసాయి మాస్టారు. ఇంకా తొటా, సత్యసాయి ఉత్తి మోసగాడు" అంది.

అద్దిరిపోయాను నేను. ఎందుకంటే, అంత డైరెక్ట్‌గా చెప్పగలగాలి అంటే, ఎంత జ్ఞానం కావాలి, ఎంత అనుభూతి కావాలి!

అంత చిన్న వయసులో వాళ్ళకి అంత జ్ఞానం వచ్చేసిందే అని ఆశ్చర్యపోయి, "ఎందుకూ?" అని అడిగాను.

"అదేంటి మాస్టారు, ఆ మాత్రం తెలియదా! శిరిడీసాయి చిరిగిపోయినటువంటి కఫ్నీ వేసుకుంటాడు. సత్యసాయి ......"

**అంటే ఏమిటి!**

- వాడి దగ్గర ఉన్నది కూడా వీళ్ళకి ఇచ్చే యాలి, వాడు చింకి బట్టలేసుకోవాలి.

ఇంతకంటే ఏం దిగజారాలి మీరు?

- మీకు సకలైశ్వర్యాలు ఇవ్వాలి అని కోరుకునేటటువంటి వ్యక్తి అడుక్కు తినాలి అనేటటువంటి దుర్బుద్ధి.

అదేగా ఆ భావం. ఆ మాటల వెనకా తల ఉన్నటువంటి భావాన్ని అర్థం చేసు కోండి మీరు. అది పిల్లల తప్పు కాదది. ఆధ్యాత్మికతలో వచ్చినటువంటి - అధోగతి.

- మీకు సకలైశ్వర్యాలూ ఇచ్చేవాడు బిక్ష గాడు అవ్వాలి. వాడు కాస్త టిప్‌టాప్‌గా ఉన్నాడనుకోండి, కచ్చితంగా వాడు మోసగాడు.

-- ప్రశ్నే లేదసలు వాడు మోసగాడే.

అది పిల్లల బుర్రలలోకి దూర్చాం మనం. ఒక్కసారి అయినా అసలు బుర్రలు మనవి పనిచేస్తే,

**సర్వస్వమూ నీకు ఇచ్చేటటువంటి వ్యక్తి దగ్గర ఎంతుండాలి?**

రుక్మిణీదేవి కూడా అక్కడ దెబ్బతింది అనిపిస్తుంది నాకు. రుక్మిణీదేవి భక్తిలో కూడా లోపం ఉంది. ఎంచేత లోపం ఉందో మీరు ఊహించండి. ఏ సంఘటన గురించి చెప్తూ అంటున్నాను నేను?

కుచేలుడి అటుకుల గుప్పెళ్ళు కృష్ణుడు తింటూ ఉంటే, ఇంకొక గుప్పెడు ఆపేసింది. "బాబూ నువ్వు ఇచ్చావనుకో మేం కూడా నీ కూడా వచ్చేయాలి."

**నిజమైన భక్తుడు ఏం చెయ్యాలి?**

ఆపడు.

రుక్మిణి ఆపి ఉండదు. ఈ చపట దద్దమ్మ కథలన్నీ కూడా ఈ మధ్యన ఎవడో ఇరికించి, చాలా గొప్పగా వ్రాస్తాడు. మనం కూడా చాలా గొప్పగా ఫీలయిపోతాం.

రుక్మిణి కచ్చితంగా అలా చేసుండదు. చేస్తే రుక్మిణి గొప్పే కాదు అసలు. కృష్ణుడు ఎక్కడుంటే అక్కడ ఉంటానంటుంది తప్ప, కృష్ణుడి ఐశ్వర్యం కావాలా రుక్మిణికి?

ప్రఖర ప్రజ్ఞ - ప్రతీ సంఘటననూ కూడా మీరు ప్రజ్ఞతో విశ్లేషణ చేసుకోవాలి.

**ఈ విశ్లేషణ అంతా ఎందుకంటే,**

మహా మహా భక్తుల యొక్క చరిత్ర లను కూడా, మహా మహా భక్తుల యొక్క ఆచరణలో కూడా, మన యొక్క కుచ్ఛిత బుద్ధిని దూరుస్తున్నాం మనం.

- ఇదే కల్కి అవతారము రావలసినటు వంటి సమయము.

ఇప్పుడు రాలేదనుకోండి, ఇంక వాడు వచ్చినా ఎందుకూ పనికిరాడు.

ఆధ్యాత్మికత పూర్తిగా పోయిందసలు.

**ఇప్పుడు ఆధ్యాత్మికత మనకి ఎప్పుడు అవసరం అవుతోంది?**

మనల్ని మనుష్యులు అసహ్యించుకుంటూ ఉన్నప్పుడు, శరీరము పనికిరానప్పుడు, ఎవ్వరూ మమ్మల్ని ఆదరించనప్పుడు, అది ఒక సైకలాజికల్ సొలేస్.

**సైకలాజికల్ సొలేస్ అంటే అర్థమవుతోందికదా,**

మీ యొక్క మనస్సుతో మీరు నిర్ణయించుకున్నటువంటి ఒక ఓదార్పు. అందుకు ఆధ్యాత్మికత అనుకుంటున్నాం.

భగవంతుడు అక్కర్లేదు మనకి.

**ఒకవేళ వచ్చినా ఏం అడుగుతాం?**

మా అమ్మాయికి పెళ్ళి కాలేదనో, మా అబ్బాయికి ఇది కావాలనో అడుగుతాం.

- అడగటంలో తప్పులేదు. మీరు మళ్ళీ చాలా చాలా జాగ్రత్తగా ఉండండి.

-- ప్రతి భక్తుడూ అడిగాడు.
అడగని భక్తుడు ఎక్కడున్నాడు?

- కానీ నువ్వు అడగటానికి ముందు, భగవంతుడి దగ్గరకి ఎంటరవటానికి ఒక కండిషన్ ఫుల్‌ఫిల్ చేయాలి.

నీవు సర్వస్వమూ ఇచ్చివేస్తేనే భగవంతుడి దగ్గరికి వెళతావు.

- అంచేత ముందు ఇవ్వటం నేర్చుకోండి.

థియోసాఫికల్ సొసైటీ స్థాపించిన వ్యక్తులలో చాలా అద్భుతమైన దివ్యశక్తులు కలవారు ఇద్దరున్నారు.

అనిబిసెంట్ - లెడ్ బీటర్.

- 14 ఏళ్ళ ఒక కుర్రవాడిని కల్కి అవతార మూర్తిగా తీర్చిదిద్దటానికి వాళ్ళు చాలా ప్రయత్నం చేశారు.

**అంటే ఏం చేసేవారు?**

ఆ కుర్రాడు నిద్రపోతే వాడి సూక్ష్మ శరీరాన్ని వాళ్ళతో పాటు హిమాలయాలకి తీసికెళ్ళేవారు. ఆ సంఘటన యొక్క వాస్తవికతను మీరు అర్థం చేసుకోండి.

**ఆ వాస్తవికతలో ఏం జరిగింది అక్కడ?**

14, 13 ఏళ్ళ కుర్రవాడి ప్రక్కప్రక్కన అనిబిసెంట్ - లెడ్‌బీటర్ నించుని అతని సూక్ష్మ శరీరాన్ని వేరుచేసి తీసుకెళ్ళారు. అక్కడ మైత్రేయుడిగా అవతారము చెందబోయే వ్యక్తి అని వాళ్ళు వ్రాశారు. ఫ్యూచర్ టెన్స్. అప్పుడు కనక.

- ఇప్పుడు చదువుకునేటప్పుడు ఎలా చదువుకుంటారో మీరు చూసుకోవాలి. ఇండికేషన్స్ మాత్రమే ఇస్తున్నాను.

**ఏం చెప్పారు?**

- "గురువుల యొక్క అనుగ్రహం నీకు కావాలి అంటే,

-- ముందు నీ కంటే క్రిందనున్న వాళ్ళకి

నువ్వు ఏమిచేశావు అనే ప్రశ్న నీలో రాకపోతే, అసలు గురువు అనుగ్రహం కొరకు ప్రయత్నించకు" అన్నారు.

శ్రీ యు డోంట్ ఆస్క్ ఫర్ దట్.
అసలా ప్రశ్న మీలో రాకూడదు.
బికాజ్ యు డోన్ట్ డిజర్వ్ ఇట్.
అసలు మీకు పాత్రతే లేదు.

ఉద్యోగానికి అప్లయి చేయాలి అంటే డిగ్రీ మినిమమ్ అన్నారు. "నాకు ఇంటర్మీడియట్ క్వాలిఫికేషన్ మాత్రమే ఉంది" అంటే అప్లయి చేయలేం.

శ్రీ నీకంటే క్రింద సున్న వాళ్ళకి నువ్వు ఏదైనా ఇచ్చినప్పుడే, నీకు పైనున్న వాళ్ళు చేయి అందిస్తారు.

❀ అభయ, వరద ముద్రల్లో ఈ సంకేతం ఉంది.

వెంకటేశ్వరస్వామి జగద్గురువే అని నేను చెప్పటానికి ఇది ఒక కారణం కూడా.

**అభయము అంటే ఏమిటి,**

నీకు భయం లేకుండా ఉండటం. అభయముద్ర - నీకు అభయం ఉండాలి. ఎప్పుడు నీకు అభయం ఉంటుంది? నువ్వు ఇంకొకళ్ళకి వరం ఇవ్వగలిగితే.

నువ్వు ఎవరికి వరం ఇవ్వగలవు? గురువుకా? గురువుకి కాదు, నువ్వు నీకంటే క్రింద వాళ్ళకి వరం ఇవ్వగలవు. అంతేగా! "నాకంటే క్రిందవాళ్ళెవరూ లేరు మాస్టారు!"

లేరా? ఆలోచించుకోండి.

పాతాళ లోకవాసులు కచ్చితంగా మీ కంటే క్రిందనే ఉన్నారు. భూతలంలో చాలా మంది కంపేరిటీ జీవిత విధానాన్ని పోలిస్తే, కచ్చితంగా మనకంటే క్రిందనున్న వాళ్ళు చాలా మంది కనిపిస్తారు.

**నేను వాళ్ళకి ఎట్లాంటి వరాలు ఇవ్వాలి?**

ప్రకృతి నియమాన్ని గురువు కూడా అధిగమించలేడు.

**మరి గురువులు చేసే చమత్కారాలు ఎలా జరుగుతున్నాయి?**

సైంటిస్ట్లు చేసే చమత్కారాల లాగే. ప్రకృతి నియమాలనే ఉపయోగించుకుంటాడు, ఆ నియమాలు మనకి తెలియవు.

మన చేతబడులవీ చేసేటటువంటి వ్యక్తులు, మాంత్రికులులాంటి వాళ్ళని ఆఫ్రికా అడవుల్లో 'ఊడూ' అంటారు.

❀ అదేమిటో శ్రీరామశర్మ ఆచార్య, సత్య సాయిబాబా వీళ్ళిద్దరూ కూడా ఆఫ్రికాకి వెళ్ళారు.

ఈ ఊడూ కల్ట్‌కీ వాళ్ళకి ఏదైనా సంబంధం ఉందేమో అని నా అనుమానం.

-- సంబంధం ఉందంటే నా ఉద్దేశ్యం ఏంటంటే, వాళ్ళని అణగద్రొక్కటానికి వెళ్ళారేమో అని.

అంత తప్పు వీళ్ళూ ఊడూ గ్రాఫ్ట్ వాళ్ళు అని కాదు నా ఉద్దేశ్యం. ఆ తర్వాత వీళ్ళిద్దరూ విదేశాలకు వెళ్ళలేదు.

- నాకు తెలిసున్నంత వరకు ఫారిన్ వాసనలేని గురువులు వీళ్ళిద్దరే పాపం. మిగతా వాళ్ళందరూ ఫారిన్ వెళ్ళారు.

మనం వీళ్ళని ఎన్నుకోవటంలో తప్పు చేశామేమో! సరే, ఇంక చేసేదేముంది ఎన్నుకున్నాక. ఇంక చెయ్యగలిగిందేం లేదు, కొంచెం బాధ పడదాం అంతే. వాళ్ళ శిష్యులు వెళ్ళారులే, వివేకానంద వెళ్ళాడు. గురువుల సంగతి చెపుతున్నాను.

శిష్యులు వెళతారు, నో ప్రాబ్లమ్.

ఈ ఆఫ్రికన్ జంగల్స్‌లో జరిగిన సంఘటన ఏమిటి అంటే, ఒక మధ్య వయసులో ఉన్న వ్యక్తిని బలి ఇవ్వటానికి పట్టుకున్నారు. వాడు తప్పించుకోవాలంటే ఏదో చమత్కారం చూపించాలి కదా!

"హం హాం, హం, మీ మాంత్రికుడు చెయ్యలేనిది నేను చేస్తాను" అన్నాడు.

"చేస్తే వదిలేస్తాం!" అన్నారు.

**ఏం చేశాడట వాడు,**

వాడి పళ్ళ జంట రెండూ పీక్కున్నాడట. కట్టుడు పళ్ళు ఉంటాయికదా, పై పళ్ళ జంట, క్రింద పళ్ళ జంట, అవి నోటి లోంచి లాక్కున్నాడట. వాళ్ళ మాంత్రికుడు అది చెయ్యలేడుగా. సరే. తప్పించుకున్నాడు. ఆ మాంత్రికుడు వీడి వెంట పడ్డాడు ఆ మాజిక్ ఎలా చేశావని!

మనకి నవ్వు వచ్చింది. కాని మాంత్రికుడు ఆశ్చర్యపోయాడు.

- గురువులు చేసే పనులలో కూడా ఆశ్చర్యాలు ఇలాగే ఉంటాయి.

మీకు తెలిస్తే దీనికా ఈయనని గురువు అనుకున్నావు అని ఇలాగే నవ్వుతారు.

**ఎందుకంటే,**

చమత్కారాల కోసం గురువు వద్దని.

గురువుగారు అందుకే చమత్కారంకో నమస్కార్ అంటారు. చమత్కారాలన్నీ కూడా కిటుకు తెలిస్తే చమత్కారాలేం లేవక్కడ. కిటుకు తెలిస్తే, కండిషన్ అది. మరి ఆ కిటుకు వాళ్ళు చెప్పరుగా!

ఫ్లాష్ టార్చిలైట్ తీసుకొని వెళ్ళాడను కోండివాడు ఆఫ్రికన్ జంగల్స్‌లోకి. చీకటి పడిపోయింది, వీడు లైట్ వెలిగించుకుంటాడు. వాళ్ళ ఫీలింగ్ ఎలా ఉంటుంది? ఇంక నీకూ అవతారమూర్తికీ ఏం తేడా లేదు.

- అలాగే ఆధ్యాత్మిక జగత్తులో గురువుల చరిత్ర అంతా చదివితే మనం గుర్తు పెట్టుకునేది ఈ చమత్కారాలనే.
- గురువుల యొక్క ఆధ్యాత్మిక స్థితి గురించి మనం ఆలోచించం.

శ్రీ ఇంతకంటె ఆధ్యాత్మిక స్థితిలో క్రిందకి పడిపోయే స్థితి ఉంటుందా!

"నువ్వు గాయత్రి చేశావు,
ఏం లాభమయింది?"

మనుష్యుల యొక్క అహంకారానికి నాకింకా ఆశ్చర్యం వేస్తుంది, ఆనందం కూడా వేస్తుంది, "నువ్వు గాయత్రీ చేశావు కనక ఇది అయిపోయింది" అంటారు. గాయత్రీ అమ్మవారికి పీడి మీద కోపం వచ్చిందట.

❀ అంతకంటే పరమ మూర్ఖమైనటువంటి మాట నేనసలు వినలేను.

చాలామంది పండితులు కూడా ఈ మాట అంటారు.

❀ వాళ్ళ పాండిత్యానికి జోహార్లు!
నేను వాళ్ళతో వాదించను కూడా!!
వాదించలేను కూడా!!!
గోడకి వెళ్ళి ఎవడు బుర్ర కొట్టుకుంటాడు? నేను కొట్టుకోను.

అమ్మకి, జగజ్జననికి, ప్రేమమూర్తికి
అనేమి నువ్వు తిట్టుకున్నావని
కోపమొచ్చిందట 'ట'.

మీరు నమ్మేస్తారట.

ఎందుకో తెల్సా! ఎలా ఎగ్గొట్టాలి అని మీకోరికాయె! మీ అంతట మీరు ఎగ్గొట్టకుండా, వాడూ కారణం.

ఇంతకంటే కూడా క్రింద పడగలరా, ఆధ్యాత్మిక జగత్తులో.

**అంటే వింటున్న మాట?**

శ్రీ ఎవరి దయవల్ల నువ్వు జీవిస్తున్నావో ఈ సంపూర్ణ చరాచర జగత్తు ఎవరి వల్ల ప్రేరేపింపబడుతుందో,
వారిని ఉపాసన చేయుటం వల్ల మీకు బాధలొచ్చాయి అనేటటువంటి మూర్ఖత్వం కంటే దిగజారగలరా?

**మరి కల్కి అవతారం ఎప్పుడు రావాలి?**

ఇప్పుడు రాలేదనుకోండి,
అసలు కల్కి అవతారం అక్కర్లే

తప్పు చేసినప్పుడు తప్పు సరిదిద్దే వాడు ప్రక్కన లేకపోతే, వాడు గురువు ఎలా అవుతాడు? అర్థమవుతోంది కదా!

ఆధ్యాత్మికత యొక్క 'సర్వే సర్వా' హిందీలో సర్వేసర్వా అంటే ఎన్సైక్లోపీడియా, పండితులు చెప్పే మాటలు ఇవి. నీకు డౌట్ ఏదైనా వస్తే, ఎక్స్పర్ట్ దగ్గరికి కదా వెళతావు నువ్వు, ఆ ఎక్స్పర్టే తప్పు చెప్తే?

❀ అందుకే గురుదేవులు ఎప్పుడూ చెప్పేవారు, "ప్రఖర ప్రజ్ఞ, నువ్వు ముందు నీ బుర్రని పదును పెట్టుకో నాయనా. లేకపోతే నిన్ను చంపేస్తారు అందరూ.
-- ఆధ్యాత్మికత పేరుతో ఛద్మవేషధారులే ఉన్నారు.

శ్రీ ఎప్పుడూ కూడా ఆధ్యాత్మికతలో ఎవరికీ బాధ రాలేదు.

-- బాధలు పోతాయికదా!

దీన బంధు - అంటామాయ! కదా!

ఆ దీన బంధుని నువ్వు సమానంగా పిలవలేదట, అంచేత ఆయనకి కోపమొచ్చేసిందిట.

ఏంటీ మూర్ఖత్వం?

ఇవన్నీ కూడా వాస్తవికాలుగా మీకు నమ్మకంగా చెప్పబడుతున్నాయికదా! కాదా?

ఇప్పుడు కనుక వీటిని నివారించగలిగేటటువంటి వ్యక్తి సశరీరంగా భూమి మీద లేకపోతే, ఇంక గ్యారంటీగా ఇవి నివారింపబడవు.

శ్రీ అంచేత కల్కి అవతారము కచ్చితంగా భౌతిక శరీరంతోనే ఇప్పుడు మానవుల మధ్య ఉండి ఉండవలె!

అదీ మీ యొక్క అదృష్టం.

**అదృష్టం ఏమిటంటే,**

అవతారమూర్తి ఉన్నప్పుడు
మీరు ఉన్నారు.

**కానీ దురదృష్టం కూడా ఏమిటీ అంటే,**

అవతారమూర్తి చెప్తే తప్ప మీరు
అవతారమూర్తిగా ఆయనని గుర్తించరు.

మానవజాతి యొక్క ఇంకొక దౌర్భాగ్యం!

శ్రీ మీరు ఆలోచించండి.

-- ప్రతీ కథలోను, ప్రతీ భక్తుడి యొక్క జీవిత చరిత్రలోనూ జరిగింది అదే.

మొన్న తుకారాం సినిమా చూస్తున్నాం కదా, ఎవరాయన. మహాభక్తుడు (అని చెప్పుకునే విలన్ రోల్), పోతన యొక్క పునర్జన్మ ఎత్తినవాడు, మహాభక్తుడు పక్కనే ఉండగా మరి ఈ తుకారాంగారిని ఎవరు నమ్ముతారు?

అసలు నేనెందుకు మిమ్మల్ని ఇంతగా ఉత్సాహపర్చడానికి ట్రై చేస్తున్నానో, నేను చెప్తున్నది చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి.

శ్రీ నెవర్ బిఫోర్ ఏ ఛాన్స్,
మళ్ళీ ఈ ఛాన్స్ రాదు.

అవతారమూర్తితో మీరు పనిచెయ్యాలి
అంటే రజ కల్పాంతం అయిపోవాలి.

మళ్ళీ సత్యయుగంలో మత్స్యావతారం వస్తే, సప్తఋషులలో మీరు ఒకరు అయితే, వాడితో పాటు నువ్వుండగలవు. అంతేగా మత్స్యావతారం. మత్స్యావతారం ఎవరిని దాటించింది? అందరినీ దాటించలేదు. సప్తఋషుల్ని దాటించింది. అంతేకదా!

❋ అంచేత మళ్ళీ అవతారమూర్తితో కలిసి మీరు పనిచెయ్యాలి అనుకునే పరిస్థితి రావాలి అంటే ఏమవ్వాలి?

-- కనీసం మీరు సప్తఋషులలో ఒకర్తె ఉండాలి.

అమ్మో! ఇంత మందిలో ఆ పోటీ తట్టుకోలేం మనం.

ఈ 10, 15 సంవత్సరాలు క్రూషియల్ పీరియడ్.

మనకి, అవతారమూర్తికి కాదు. అది గుర్తుంచుకోండి. మనకి ఇంపార్టెంట్.

అసలు మేము రాముడి తరపున యుద్ధం చేయాలా, రావణాసురుడి తరపున యుద్ధం చేయాలా అని హనుమంతుడు, అంగదుడు వీళ్ళు కన్‌ఫ్యూజ్ అవ్వాలి తప్ప, రాముడికి తెలుసు తను రావణాసురుడిని చంపేస్తానని.

హనుమంతుడు కన్‌ఫ్యూజయ్యాడు కూడా. సాధకుడి యొక్క మనస్సు ఎలా ఉంటుందో చదవండి సుందరాకాండలో. మనస్సే కదా, మనిషే కదా వాడు.

ఆ రావణుడి యొక్క ఐశ్వర్యాన్ని చూసి చలిస్తాడొక్కసారి. ఎక్కడో అడవిలో ఉన్నటువంటి ఆ రాముడిని పట్టుకుని నేను వ్రేలాడుతున్నాను. ఈ రావణాసురుడితో కలిస్తే, చేతులు కలిపితే, ఓహో, ఆహా అనుకుంటాడు. తన శక్తి తనకి తెలుసుకదా!

హనుమంతుడు లాంటి వాడు రావణాసురుడితో కలిస్తే ఏమై ఉండేదో! మనం ఊహించలేం. కలవడు ఎటూ్చీ. సో నో ప్రాబ్లమ్.

కానీ అదే గందరగోళం మనకి వస్తూ వుంటుంది మధ్యమధ్యలో. వచ్చిన గొడవది. అందుకు ఈ ఉదాహరణ ఇచ్చింది.

అంచేత బుద్ధుడు మళ్ళీ మైత్రేయుడిగా వస్తాడని కథ ఉందికదా. రీయప్పీరియన్స్ ఆఫ్ క్రైస్ట్, క్రైస్ట్ మళ్ళీ వస్తాడని. వీళ్ళిద్దరేనా చెప్పింది వస్తానని?

**భగవద్గీతలో ఏం చెప్పాడు?**

యదా యదా హి ధర్మస్య గ్లానిర్భవతి భారత
అభ్యుత్థానమధర్మస్య తదాత్మానం సృజామ్యహం
(భ.గీ. 4-7)

ఓ అర్జునా! ఎప్పుడెప్పుడు ధర్మముక్షీణించి, అధర్మము వృద్ధియగుచుండునో, అప్పుడప్పుడు నన్ను నేనే సృష్టించుకొనుచుందును (నేను అవతరించుచుందును).

పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతామ్
ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే
(భ.గీ. 4-8)

సాధు, సజ్జనులను సంరక్షించుటకొఱకును, దుర్మార్గులను వినాశమొనర్చుట కొఱకును, ధర్మమును లెస్సగ స్థాపించుటకొఱకును నేను ప్రతియుగము నందును అవతరించుచుందును.

బుద్ధుడైతే మళ్ళా ఒక్కసారి వస్తానన్నాడు. క్రైస్టు ఇంకొకసారి వస్తానన్నాడు.

- ఈయన (జగద్గురువు) నిజంగా బిగ్ బాస్. ఎప్పుడూ వస్తూనే ఉంటాడు.
- ఆయనకి పనేం లేదు. అలా వచ్చేస్తూ ఉంటాడు. కాని కండిషన్స్ చెప్పాడు.

**ఎప్పుడెప్పుడు వస్తాడట?**

అధర్మము ఎప్పుడైతే ప్రాముఖ్యత
సంతరించుకుంటుందో అప్పుడు.

అభ్యుత్థానము అంటే ఉబకటం. అభ్యుత్థానం అంటే ఉబికిఉబికి వస్తుందే, పైకి లావా ఉబుకుతుంది.

దేని అభ్యుత్థానం? అధర్మానిది.

**ఇప్పుడు జరుగుతోంది ఏమిటి?**

ఏదో ఒకచోట, ఫలానా వ్యక్తులని ఏరేం చూపించక్కర్లేదు. ప్రతిచోటా అంతే. సైంటిస్టుల్లో అధర్మం, పొలిటీషియన్సులో అధర్మం, బిజినెస్‌లో అధర్మం, అభినేతలలో అధర్మం, లిటరేచర్, వ్రాత వ్రాసేవాళ్ళల్లో అధర్మం, అంతా అధర్మమే.

ప్రపంచంలో మానవజాతి యొక్క ఉచ్ఛస్థాయిలో ఉన్నవి ఈ 5 గ్రూప్స్ కదా. వ్యాపారవేత్తలు, దేశాధినేతలు, అభినేతలు, సైంటిస్టులు, సాహితీ వేత్తలు.

- ఈ ఐదుగురూ కూడా ధర్మవేషధారులే. కదా! మీకు డౌటా ఇంకా?
- మీరు ఇంకేం చేస్తారు? మీ యొక్క ఆదర్శమూర్తులే ఎలాంటి వాళ్ళు? మరి మీరేమౌతారు?
- అంచేత మీకు ఈ ధర్మవేషధారులని గుర్తింపచేయగలిగే జ్ఞానాన్ని ఇచ్చి, ఆధ్యాత్మికత యొక్క నిజ స్వరూపాన్ని ఎప్పుడైతే ఎవరైతే బయటపెడుతున్నారో,

కచ్చితంగా వాళ్ళే కల్కి అవతారమై ఉంటారు.

అంతేకదా!

మనం ఇప్పుడు గురు పరంపర గురించి ఆలోచిద్దాం.

గురు పరంపర ఈ పనే చేస్తోందా, ఇంకొక పని ఏదైనా చేస్తోందా? ఏం చేస్తోంది గురు పరంపర లేదా ఏ గురువైనా?

వాస్తవికమైనటువంటి సత్యాలు ఏమిటి అనేది గుర్తించండి. కబీర్‌దాస్ దగ్గర నుంచి మతము, ధర్మము పేరిట కొట్టుకో వద్దు అని చెప్పుకొస్తున్నారు. ఈ శిష్యులు గారు, కబీర్‌దాస్‌గారు పాపం శరీరం వదిలి వెళ్ళిపోయారు. అందుకే వెళ్ళిపోయారు అనుకుంటాను ఇప్పటికీ నేను.

**ఏం జరిగిందో కథ తెలుసుకదా,**

శరీరాన్ని దహనం చేయాలా, సమాధి చేయాలా అని కొట్టుకు చచ్చారు శిష్యులు. కాశీలో నేను ఉన్నప్పుడు కబీర్‌దాస్ ఉన్న ఇల్లుని నేను వెళ్ళి చూశాను. ఏం లేదు.

కల్కి అవతారం, ఆ తీవ్రత.

- కబీర్‌దాస్ మత ఛాందసాల మీద దెబ్బ అప్పుడే కొట్టాడు. ఇప్పుడు కొట్టడానికి ఏదో భయపడుతున్నాం మనం.
  ఆయనకా దమ్ము అప్పుడే ఉంది.

ఇప్పుడేముంది, ఎవడైనా ఏదైనా అనొచ్చు. కాన్‌స్టిట్యూషన్‌లో ఆర్టికల్ ఏదో ఉంది, వాక్ స్వాతంత్ర్యం. పాపం అప్పుడు కబీర్‌దాస్‌కి ఆ కాన్‌స్టిట్యూషన్ తెలియదు.

**ఏం చెప్పాడు!**

పత్తర్ పూజే హరి మిలే, శిలోపాసన చేసేవాళ్ళ మీద దెబ్బ. రాయిని పూజిస్తేనే దేవుడైతే, కాశీలో ఉంటూ అన్నాడు. ఎక్కడ అన్నాడో గుర్తుంచుకోండి. తో మై పూజూ పహాడ్ అన్నాడు.

గురువుల యొక్క వాక్కులో ఉన్న అద్భుతమైనటువంటి చతురత ఏమిటీ అంటే చెప్పకుండా వాళ్ళు ఎవరో చెప్పేస్తారు.

కొండని పూజించమని ఏ అవతార మూర్తి అయినా చెప్పాడా, ఎక్కడైనా?

గుర్తించటానికి ఆ ప్రజ్ఞ కావాలి. మామూలు తెలివితేటలు సరిపోవు. పైకి ఏమనిపిస్తోంది అది? తిట్టినట్టు అనిపిస్తోంది. హిందూధర్మాన్ని తిట్టినట్టేగా!

**కానీ ఇన్‌డైరెక్ట్‌గా ఏం చెప్పాడు!**

ఆ కృష్ణుడే నేను అన్నాడు. కొండని పూజించమని చెప్పిన ఇంకొక అవతార మూర్తి ఎక్కడైనా ఉన్నాడా మీకు?

అద్భుతమైన చాతుర్యం. ఇంటెలిజెన్స్, తెలివితేటలంటే అదే మరి. అవి గురువుకి ఉండక నీకూ నాకూ ఉంటాయా?

కర్‌మే తో మాలా ఫిరై, జీభ్ ఫిరై ముఖ్ మాహి
మన్వా తో దశ దిశ్ ఫిరై, యహ్ తో సుమిరన్ నాహి

చేతిలో ఏం తిరుగుతోందిట? జపమాల. చాలామందిని మీరు చూస్తుంటారు. చేతిలో మాల త్రిప్పుకుంటూ మాట్లాడేస్తూంటారు. కానీ పాపం కబీర్‌దాస్‌కి తెలీదు, యోగః కర్మసు కౌశలమ్, రెండు పనులూ ఒకసారే ఎలా చెయ్యొచ్చో.

ఇప్పుడు త్రీ ఇన్ వన్. టు ఇన్ ఒన్ కాదు. కాని త్రీ ఇన్ ఒన్ లో కూడా మూడూ ఒక్కసారి పని చెయ్యవు. ఏదో ఒకటే పని చేస్తుంది. చేతిలో మాల తిరుగుతోందిట. నోట్లో నాలిక తిరుగుతోందిట. మనస్సు పాపం? ఎబిలిటీ చూడండి మనది.

**సాధకుడి యొక్క గొప్పతనం ఏమిటంటే,**

చేతితో మాల త్రిప్పెయ్యగలుగుతున్నాడు. నోట్లో నాలిక త్రిప్పేస్తున్నాడు. మనస్సు పది దిశలూ త్రిప్పుతున్నాడు.

"బాబూ ఇది స్మరించడం కాదు" అన్నాడు.

**అంటే ఏం చెప్పాడు అక్కడ ఇన్‌డైరెక్ట్‌గా!**

ఎలా స్మరించాలో కూడా చెప్పాడు. గురువు యొక్క వాక్కులో 2 వైపులా పదును ఉంటుంది. మరి అందుకే గురువులు వాళ్ళు.

శ్రీ కల్కి అవతారమూర్తులైనా, గురువులైనా ఒకటే అన్నది నేను చెప్పటానికి చేస్తున్నటువంటి ప్రయత్నం ఇది.

అటువంటి గురువు చనిపోయిన తర వాత ఆ శిష్యులు ఆ శవం మీద కొట్టుకుంటే, ఆ శవం మీద ఉన్న గుడ్డ తీస్తే ఏముంది అక్కడ? పువ్వులు.

- అప్పటికీ బుద్ధి రాలేదు వీళ్ళకి.
- సగం మల్లెపూలని కాల్చారు.
  సగం మల్లెపూలని సమాధి చేశారు.
- శిష్యులే శిష్యులు! భలే శిష్యులు దొరు కుతారు గురువులకి.
- జీవితాంతం ఆయన సంపాదించుకు న్నది ఏమిటీ అంటే, ఇది.

ఆయన మల్లెపూవులాగ స్వచ్ఛముగా ఉంటే, ఆ స్వచ్ఛత మీద ఒకడు అగ్ని పల్లితే, ఇంకొడు మట్టి చల్లాడు. దహించడమంటే అంతేగా!

కానీ ఆ పరంపర ఖండితం అవలేదు.

- కల్కి అవతారములో ఉన్నటువంటి గొప్పతనం ఏమిటీ అంటే,

  ఒక్క శరీరంతోనే ఉండదది.

  కంటిన్యూటీ ఆఫ్ బోడీస్.

బహూని మే వ్యతీతాని జన్మాని తవ చార్జున
తాన్యహం వేద సర్వాణి న త్వం వేత్థ పరంతప
(భ.గీ. 4-5)

శత్రువులను తపింపజేయు ఓ అర్జునా! నీకు ను, నాకును ఇంతవరకు అనేక జన్మలు గతచినవి. వాని నన్నిటిని నేను ఎఱుగుదును. నీ వెఱుగవు

అనేక శరీరాలలో నేను వస్తూనేవుం టాను. నేనే వచ్చేది. అవన్నీ నాకు గుర్తు న్నాయి. నీకు గుర్తులేదు.

ఇది ఎవడు ఎవడు చెప్తున్నాడో వాడు గ్యారంటీగా అవతారమూర్తి అవ్వాలి కదా!

ఇది చెప్పిన గురువు ఎవరైనా ఉన్నారా?

ప్రతీ ఒక్కడు, వాళ్ళ యొక్క పూర్వ జన్మలు చెప్పారు. చాలామంది రాబోయే జన్మలూ చెప్పారు.

**అటువంటి వాళ్ళు ఖచ్చితంగా ఎవరై ఉండాలి?**

అవతారమూర్తులే అయ్యుండాలి.

కల్కి అవతారాలే అయ్యుండాలి.

**మరి ఇన్ని అవతారాలుంటాయా?**

కల్కి అవతారము యొక్క విశిష్టత అదే.

**ఎంచేత? కల్కి అవతారం ఏం నేర్పాలి?**

శ్రీకృష్ణుడు అర్జునుడికి చెప్పినది ఇప్పుడు విస్తరించింది. అక్కడ అర్జునుడికి మాత్రమే శ్రీకృష్ణుడు చెప్పాడు. ఇక్కడ ప్రతీ అవతారమూర్తి అనేకమందికి ఈ విషయం అవగాహన అయ్యేటట్టు చెప్తున్నాడు.

అందుచేత, గురుసత్తా అన్నా,

కల్కి అవతారం అన్నా ఒకటే.

- ఏకసూత్రత. గురువుల యొక్క శరీరా లలో మీకు కల్కి అవతరణ యొక్క ఏకసూత్రత కనిపిస్తుంది.

❀ అనేక రూపాలలో కల్కి కనిపిస్తాడు మీకు.

శ్రీ అంచేత కల్కి అవతారముతో మీకు పని చెయ్యాలీ అని ఉంటే,

-- గురువుకి సర్వస్వమూ అర్పించుకోవటం తప్ప ఇంకొక దారిలేదు.

❀ మరి సర్వస్వం అర్పించుకునే దమ్ము ఉన్నదా ఈ కాలంలో ఎవరికైనా?

-- నాకు లేదు. మిగతావాళ్ళ సంగతి ఎందుకు! అంచేత ఆ దమ్ము ఉన్న వాళ్ళని రానివ్వను, మళ్ళా నాకు దెబ్బ.

మా గురువుగారూ నాకు తగినవాడే.

❀ అంచేత 'అంతా ఇవ్వక్కర్లేదురా బాబూ' అన్నారు

-- అంశదానం, సమయదానం చాలు.

**ఎంచేత?**

అంత భ్రష్టుపట్టిపోయింది జాతి.

శ్రీ అదే గొప్ప అనుకుంటున్నాం.

-- అంశదానం, సమయదానం ఇస్తేనే అబ్బో నేను చాలా చేశాను గురువుకి అనుకుంటున్నాడు.

అంతా ఇమ్మంటే అసలివ్వడు.
వాళ్ళకీ తెలుసు, సర్వజ్ఞులు వాళ్ళు.

ఇవ్వని దానికి అడగటం ఎందుకు! అడిగి మాట పోగొట్టించుకోవడమెందుకు!

ఈ కంటిన్యుటీ ఆఫ్ కాన్షియస్‌నెస్ చేతనత్వం యొక్క ఆ 'సూత్రే మణిగణా ఇవ' అటువంటి చేతనత్వాన్ని మీరు కనుక గుర్తించుకోగలిగితే, అంటే అర్థమేంటి అక్కడ చాలా స్పష్టంగా వాళ్ళు చెప్పేది, అప్పుడూ ఇప్పుడూ అలాగ నేనే ఉన్నాను అంటే, నువ్వు ఉన్నట్టా, లేనట్టా!

అంచేత గురువు ఎప్పుడున్నాడో
కళ్ళుతముగా గురువుతోపాటు
శిష్యులున్నారు.

అసలు శిష్యులు లేకపోతే గురువు లేడు. పాపం అది వాళ్ళ దురదృష్టం. అసలు చాలాసార్లు మర్చిపోతూవుంటాం మనం. మనం చాలా ముఖ్యం. శిష్యులే లేరనుకోండి, గురువు ఏం చేసుకుంటాడు పాపం!

❀ అంచేత ఈ గురువులు - శిష్యులు, ఇద్దరూ ఎప్పుడూ కచ్చితంగా కలిసే పుడతారు.

మీరు ఇది అర్థం చేసుకోండి చాలా జాగ్రత్తగా. ఇది మీరు దాటలేరు.

**కానీ తేడా ఏమిటీ అంటే**

గురువుకి తెలుసు,
అర్జునుడికి పాపం తెలీదు.

మనం అర్జునుడితో పోల్చుకోవచ్చు హాయిగా మనల్ని. ఈ విషయంలో మాత్రమే. మళ్ళా తపస్సులు వాటితో పోల్చుకోవద్దు.

శ్రీ అంతేకాదు. గురువుతో పాటు మనం ఎప్పుడూ కలిసి పుట్టినప్పుడు ఇన్ని జన్మల బట్టీ గురువుని మనం ద్వేషిస్తూనే వచ్చాము.

-- చంపుతూనే వచ్చాము అని కూడా మీరు గుర్తించాలి.

బాధగా ఉన్నా మీరు ఇది గుర్తించలేకపోతే అవతారమూర్తిని గుర్తించలేరు.

కబీర్‌దాస్ ఉదాహరణ మాత్రమే ఇచ్చి ఊరుకున్నాన్నేను. అందరికీ అదే వర్తిస్తుంది. వివేకానందకి కూడా అదే వర్తిస్తుంది.

ఎలా వర్తిస్తుందో అన్నది మన ఉద్దేశ్యం కాదుకదా, మనకేం తెలుసో తెలిస్తే చాలు. ఈ జన్మ వరకు మనం గురువుతోనే కలిసిపుట్టాం. అర్జునుడూ కృష్ణుడూ కలిసి ఎలా పుట్టారో, అంటే అర్జునుడు మాత్రమేనా, చాలా మంది. ఉడత కూడా.

శ్రీ రాముడితో పాటు ఉడత పుట్టిందీ అంటే, ఆ ఉడత కృష్ణుడి కాలంలో మళ్ళా ఇంకొకలాగా పుట్టి ఉండవచ్చు.

-- కాస్త మీరు అర్థము చేసుకుంటే ఉడత ఎలా పుట్టిందో కూడా మీకు తెలుస్తుంది, కొంచెం ఆలోచిస్తే.

అందుకు గురువుగారు దాన్ని ప్రఖర ప్రజ్ఞ అన్నారు. దానికి మీకు దివ్యదృష్టులేం అక్కర్లేదు. కామన్‌సెన్స్ ఉంటే చాలు.

కానీ బ్లావెట్స్కీ ఒకొక్కసారి చాలా గొప్పగా మాట్లాడేస్తుంది. ఎంచేతంటే, అలాంటప్పుడు మనకి అర్థమయ్యేటట్టు మాట్లాడుతుంది. లేకపోతే బ్లావెట్స్కీ సాధారణంగా ఏం వ్రాసిందో అర్థం కాదు.

ఇది మాత్రం నాకు అర్థమైంది. మరి మీకు అర్థమౌతుందో లేదో చూడండి.

"ద మోస్ట్ అన్‌కామన్ థింగ్ ఈజ్ కామన్‌సెన్స్" అంది.

అంచేత కామన్‌సెన్స్ అంటే ఏముంది - సాధారణంగా ఉండదు అంది.

కామన్‌సెన్స్ అంటే అర్థమేంటి అసలు. కామన్‌గా ఉన్నది అని. కామన్ అంటే తెలుసుకదా మీకు ఇంగ్లీషులో. కామన్ అంటే అందరికీ ఉండేది. కామన్‌సెన్స్ అంటే అందరికీ ఉన్న సెన్స్ అని. ఆవిడగారేం వ్రాసింది? అ లేనిది అదేగా అంది.

అంచేత ఆ కామన్‌సెన్స్ కనుక ఉంటే కృష్ణావతారంలో ఉడత ఎలా పుట్టి ఉంటుందో దివ్యదృష్టి లేకపోయినా మీరు ఊహించగలరు. కానీ ఇదంతా నేను చెప్తున్నది చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి.

శ్రీ ఎప్పుడూ శిష్యులు గురువుని మోసగిస్తూనే వచ్చారు. ఎప్పుడూ!

-- గురువు యొక్క పని ఎవ్వరూ పూర్తిగా చేయలేదు. ఎవ్వరూ!

చివరిక్షణాలలో కూడా అర్జునుడు మోసగించడానికే ట్రై చేశాడు. చేయలేదా? నేను యుద్ధం చేయనన్నాడు.

ఓహో, ఆహా అనాల్సొచ్చింది కృష్ణుడికి. ఏదో కొంచెం ఏ మూడ్‌లోనో ఉన్నాడు అర్జునుడు, సరే అన్నాడు.

శ్రీ ఈ జన్మలో కూడా మరి మన సంస్కారాలేం చేస్తాయి?

చాలా జాగ్రత్తగా ఆలోచించండి.

శ్రీ ఇది ఆషామాషీగా చెప్పినట్లు ఉన్నా, మీరు తీవ్రముగా కనుక ఆలోచిస్తే,

-- తిరిగి ఈ జన్మలో మన చేతులారా గురువును చంపుకున్నటువంటి వ్యక్తులుగా మనము మారకూడదు.

జరిగినది అది,
ఎప్పుడూ జరిగినదదే.

శ్రీ గురువు చావడు.

-- గురువుని మనం చంపుతాము అన్నది అర్థం చేస్కోండి.

-- లేకపోతే గురువు శరీరం వదిలి వెళ్ళాల్సిన అవసరం లేదు.

గురువు అమరుడు.

**శిరిడీసాయి చావాల్సిన అవసరమేముంది?**

"నువ్వు చచ్చిపో!" అన్నాం మనం.

అది అర్థం చేసుకోండి

కలి యొక్క ప్రభావం అలా ఉంటుంది.

"మాకు అంత ప్రేమ ఉంది మాస్టారు శిరిడీసాయి మీద, మేం చంపుకుంటామా?"

విశ్లేషణ చేసుకోండి. గురుదేవులు దాన్నే ప్రఖరప్రజ్ఞ అన్నారు. ఇంక మీరు నాకు గురువు మీద ప్రేముంది అంటే, లేదు. నేను దానికి ఉదాహరణ ఇస్తాను మీకు.

నాకు సిగరెట్ మానెయ్యాలనుంది మాస్టారు. మానలేకుండా ఉన్నాను అంటే, అబద్ధం. నీకు మానాలని లేదు. మానాలనుంటే మానేస్తావు. దానికింత ఎడ్వర్టయిజ్‌మెంట్ కావాలా?

ఓ దీపయజ్ఞం చేసి ఈ రోజునుంచీ సిగరెట్ మానేస్తాను అని అలా ప్రక్క కెళ్ళగానే ఆ దీపంతోనే వాడు సిగరెట్ కాలుస్తాడు.

ఇది మోసం కాదా గురువుకి? కాదా?

శ్రీ మీ మీ వాగ్దానాలు మీరు ఎన్ని సార్లు భంగం చేసుకోవటంలేదు?

అది కూడా గురుద్రోహమే.

గురువంటే ఏమిటి? 'జ్ఞానము'.

మాట ఇచ్చి తప్పటం. అందులో సమయదానం ఇచ్చి తప్పటం.

* సమయము చాలా ఇంపార్టెంట్, టైమ్ చాలా ఇంపార్టెంట్. గురువులకి అది కావాలి. మీ యొక్క కాలము కావాలి.

- డబ్బు ఎవరికి కావాలి?
- డబ్బు గురువుల దగ్గర కావలసినంత మూలుగుతోంది.

22 లక్షలొచ్చి పడతాయి వెంకటేశ్వర స్వామికి. పడితే దాన్ని దేనికో అద్భుతంగా ఉపయోగించుకుంటున్నాడు.

- అది వెంకటేశ్వరస్వామి కార్యక్రమాలకి తప్ప మిగతా వాటికి ఉపయోగిస్తాం.
- గురుద్రోహం.

జాగ్రత్తగా వివేచన చేసుకోండి.

కల్కి అవతారము సకల గురు
స్వరూపాలలో ఉన్నది.

- అందేత అవతారమూర్తితో మేం పని చెయ్యలేకపోతున్నామని మనం ఏడవ క్కర్లేదు, బాధపడక్కర్లేదు.
- నీ రాయి కూడా దాని మీద పడి ఆ అవతారమూర్తిని చంపకుండా ఉంటే చాలు.

ఎట్ యూ బ్రూట్ అంటాడొకతను. తెలుసా ఎవడో? జూలియస సీజర్ని, అదో విచిత్రమైన కథ, తరవాత ఎప్పుడో చెప్పుకుందాం. స్నేహితుడే పొడుస్తాడు. కానీ పొడవటంలో జ్ఞానం ఉంది. పాపం మంచి కోసమె పొడుస్తాడు. తర్వాత ఎప్పుడైనా ఆలోచిద్దాం. అది ఇప్పుడు అప్రస్తుతం కాని. చెప్పిన విషయం అర్థం చేసుకోండి.

కల్కి అవతారము అనగా
గురు సంగమమే.

## ఏ గురు పరంపర?

ఏ గురు పరంపరైనా సెలెక్ట్ చేసుకోండి, మీ ఇష్టం. మీకు ఏ గురువు ఇష్టమైతే ఆ గురువు. ఈ గురు పరంపర (గురుసత్తా) ఫొటోలే మీరు పెట్టుకోవక్కర్లేదు.

మీరు కంటిన్యూటీ చూసుకోగలిగితే అందరి గురువులూ కలిసే ఉంటారు. శిష్యులు కొట్టుకుంటారు. గురువులు ఎప్పుడూ కొట్టుకున్నట్టు మనం వినలేదు.

బుద్ధుడు - మహావీరుడు సమకాలికులు. కానీ వాళ్ళిద్దరూ కొట్టుకున్నారని కానీ, మాట్లాడుకున్నారని కాని ఏమీలేదు. కాని మహావీరుడి భక్తులూ, బుద్ధుడి భక్తులూ మాత్రం కొట్టేసుకుంటారు.

అందేత గురు పరంపరని కల్కి అవతారము అని అవగాహన చేసుకోగలిగే ప్రజ్ఞ మనకి ఉంటే, దానిని ఈనాడు మనం జీర్ణం చేసుకోగలిగితే, ఆధ్యాత్మిక జగత్తులో ఒక మెట్టు మనం ఎక్కేసినట్టే.

## ఆ మెట్టు ఎక్కి ఏం చెయ్యాలి?

అందరూ సుఖంగా ఉండాలని కోరుకుంటూ, మరి ఇది కంటిన్యూటీ కదా, అందేత స్వస్తి అనను.

# భూమిపై సశరీరముగా ఉన్న కల్కి అవతారము

(22.2.02 నుండి 2.3.02 వరకు సప్త ఋషి ఆశ్రమం, గుంటూరులో డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారు ఇచ్చిన ఉపన్యాసాలు నుండి)




- 2000 నాటికి ఎదురు చూసిన అద్భుత సంఘటన జరిగిపోయింది
- రామరాజ్య స్థాపన ప్రస్తుతం జరుగుతోంది
- అవతారం యొక్క దుష్ట శిక్షణ కార్యక్రమం పూర్తయిపోయింది
- సశరీరంగా ఉన్న అవతారమూర్తి యొక్క అనుగ్రహం ధ్యానస్థితిలో ఉన్న వాళ్ళకి మాత్రమే వస్తుంది
- మీలోని 3 శక్తులను మేల్కొల్పటానికి మానవజాతిలో గురువులు ప్రవేశ పెట్టిన రోగాలు - కేన్సర్, డయాబెటిస్, హార్ట్ ఎటాక్
- సమయదానము - అంశదానము - ప్రతిభాదానము
- శక్తిని నియమయు ముద్రగా వినియోగించుకుంటోన్న సమాజం
- ఇప్పటికే ఏర్పడిపున్న ఆ అమరుల సమాజంలో చేరటానికి సంసిద్ధులు కండి

ఓం ............ ఓం ............ ఓం ..........

గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీగురవేనమః

అఖండమండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్
యత్పదం దర్శితంయేన తస్మై శ్రీగురవేనమః

- ప్రపంచం యొక్క కాలగమనంలో 2000 వ సంవత్సరానికి సంపూర్ణ మానవజాతికి జరగబోతూ ఉన్నదని ఎదురు చూసిన ఒక అద్భుత సంఘటన జరిగిపోయింది.
- -- కానీ దానిని మనం గమనించలేదు అన్నది తెలపటానికి గత రెండు నెలలుగా నేను ప్రయత్నం చేస్తున్నాను.
- -- ఆ సంఘటనను మీరు అర్థం చేసుకోవటమే కాకుండా, మీరు దానిని ఇతరులకు తెలపాలి.

---

- 2000 వ సంవత్సరానికి ప్రపంచం ఎదురు చూసిన ఆ అద్భుత సంఘటన జరగటం వలన రాబోయే 8 సంవత్సరాలలో అతి స్పష్టంగా రామరాజ్య స్థాపన జరుగుతుంది.
- ఇది భవిష్యవాణి కాదు.
- -- ఆ రామరాజ్యస్థాపన ప్రస్తుతం జరుగుతోంది. మీరు దానిని గుర్తించాలి.

ప్రపంచ యుద్ధాలు రెండింటిని చూసిన పెద్దవాళ్ళు మనలో చాలా మంది ఉన్నారు. వాళ్ళని అడిగితే ఆ యుద్ధాల వల్ల వాళ్ళ జీవితాల్లో ఏ మార్పూ రాలేదని చెప్తారు. ఎంచేతంటే,

వాటిల్లో పాలుపంచుకోలేదు కనుక.

- రామరాజ్యస్థాపనలాంటి అద్భుతమైన విశేష పరిస్థితులు ఏర్పడుతూ ఉన్నా,
- -- అందులో మనం పాలుపంచుకోవటం లేదు కనుక, అలాంటి విశేష పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఎవరైనా చెప్పినా మనకు నమ్మకం ఏర్పడదు.

ఆ విశేష పరిస్థితులు గురించి మనం చర్చించుకుంటూ, సప్త ఋషి ఆశ్రమం యొక్క కార్యప్రణాళికను నిర్ణయించుకుంటూ, ఆ ప్రణాళికను ఎంత తొందరగా

మనం ప్రపంచానికి చెప్పగలుగుతాం అనేది మనం చర్చించుకొంటున్నాం.

- ఆ ప్రణాళికను ప్రజలు పాటిస్తారా, పాటించరా, అది మనకు అనవసరం.
- కానీ కమ్యూనికేషన్స్ ఇంత బాగా విస్తృతంగా ఉన్న ఈ పరిస్థితుల్లో ఇది నేను చెబుతున్నాను అనే మాట అందరికీ అందజేసే బాధ్యత మన మీద ఉంది.

వాతావరణాన్ని మార్చటానికి రెండు విశేష ఉద్దేశ్యాలతో అవతారం వస్తుంది.

① దుష్ట శిక్షణ

② శిష్ట రక్షణ

ముందు దుష్టులను ఏరివేస్తాడు. తరవాత శిష్టులను రక్షిస్తాడు.

ఈ దుష్టశిక్షణ కార్యక్రమం పూర్తయిపోయింది.

పురాతనకాలంలో అశ్వమేధ యజ్ఞాలు ఎప్పుడు జరిగాయి అని గమనిస్తే, ఒక విచిత్రమైన తథ్యం మనకు కనిపిస్తుంది.

**అదేమిటి అంటే,**

అసుర సంహారం జరిగిపోయిన తరవాత, పనికిరాని పరిస్థితులు, అసురీ శక్తులు వాటి వీర విహారాన్ని ఆపివేసిన తరవాత, వాటిని తుదముట్టించిన తరవాత అశ్వమేధ యజ్ఞాలు జరిగాయి.

రావణ సంహారం తరవాత రాముడి అశ్వమేధ యజ్ఞం జరిగింది.

మహాభారత యుద్ధం జరిగిన చాలా కాలానికి అర్జునుడి వారసుడు బభ్రువాహనుడు అశ్వమేధ యజ్ఞం చేశాడు.

- అంచేత మనకు ఏ మాత్రం తెలివితేటలు ఉన్నా, 2001 డిశంబరులో తిరుపతిలో అశ్వమేధ యజ్ఞం జరగటం వలన ఏ కల్కి అవతారం కోసం మనం ఎదురు చూస్తున్నామో, అది జరిగిపోయిందేమోనన్న అనుమానం మనకు రావాలి.
- మీరు గమనించాల్సిన విషయం ఇది.
- అశ్వమేధ యజ్ఞం జరిగిపోయింది అంటే, ఏ అవతారం కొనం మీరు అందరూ ఎదురు చూస్తున్నారో,
- ఆ అవతారం తన దుష్టశిక్షణ అనే పని ముగించుకుంది.
- కలియుగాన్ని అంతం చేసి, రామరాజ్య స్థాపన చేస్తాడని ఏ అవతారమూర్తి కొరకు మనం ఎదురు చూస్తున్నామో,
- ఆ అవతారము తన ప్రణాళికలో సగం కార్యక్రమం పూర్తి చేసుకుని,

సశరీరంగా భౌతికంగా ఉన్నది.

ఇది అర్థం చేసుకోండి.

శ్రీ మీరు మీ తెలివితేటలను ఎంత ఉపయోగించుకున్నా, <u>ఆ అవతార మూర్తిని మీరు గుర్తించలేరు.</u>

-- దానికి మీరు ప్రయత్నం చేయవద్దు.

**ఎందుకంటే,**

ప్రశ్నార్థకంతో ఆ అవతారాన్ని మనం గుర్తించలేము. అందుకనే ఆ అవతారాన్ని గుర్తించటానికి ప్రయత్నించకండి.

శ్రీ ఒకవేళ మీరు గుర్తించామనుకుంటే అది మీ భ్రమ.

ఋషి చేతనత్వమే అవతారాన్ని గుర్తించటానికి కొన్ని సార్లు పొరపాటుపడుతుంది. మీరే గుర్తించగలిగితే, ఇంక ఋషులు ఆ సాధనలు, తపస్సులు చేయుటం ఎందుకు? అంచేత మనల్ని మనం అంత గొప్పవాళ్ళుగా భావించుకోవద్దు.

ప్రస్తుతం అవతారమూర్తి తన కార్య క్రమంలో సగభాగాన్ని పూర్తిచేసి సశరీరంగా ఉంది. అది నిజం.

శ్రీ అవతారమూర్తి సశరీరంగా ఉన్నా సరే మనం అవతారమూర్తిని గుర్తించలేం.

**ఎలాగంటే,**

✳ రావణ సంహారం తరవాత రాముడు అవతారమూర్తి అని ఎంత మందికి తెలిసింది?

వ్యాసుడు లాంటి వాళ్ళు బ్రతికి ఉండగా, మహాభారతంలో కృష్ణుడు అవతార మూర్తి అని ఎవరికి తెలిసింది?

✳ మనం మన కుటుంబాలనే సవ్యంగా నడిపించలేం. ఇంక అవతారమూర్తిని ఎలా గుర్తించగలం?

శ్రీ మరి ఆయనను గురించి తెలుసుకునే విధానమే లేదా అంటే,

-- ఉంది. అంతఃప్రేరణతో తెలుస్తుంది.

**ధ్యానస్థితిలో (గంటలు) తరబడి ఉండే వాళ్ళకు మాత్రమే ఆ అవగాహన వస్తుంది.**

అవతారమూర్తిని గుర్తించటానికి, మనకి అవగాహన అవ్వటానికి మన ఋషి పరంపర కొన్ని సంకేతాలు ఇచ్చింది.

✳ ఆకాశంలో రెక్కలు ఉన్న తెల్ల గుఱ్ఱం మీద చేతిలో కత్తిపట్టుకుని ఉంటాడు.

-- అవి ఎవరి దగ్గర వుంటాయో, అతనే అవతారమూర్తి. ఈ లక్షణాలున్న వ్యక్తి కల్కి అవతారమైనా అయివుంటాడు లేదా కల్కి బ్యానర్‌లో పని చేసేవాడైనా అయివుంటాడు.

**మరి ఈ సంకేతాలు ఎలా గుర్తిస్తాము!**

అందుకే నేను చెప్పేది, అవతారం వుంది కానీ, దానిని మనం గుర్తించలేము అని.

**మరి ఏం చేయాలి?**

రాముడితో కలవక ముందు రాముడి కార్యక్రమాలు చేసిన వాళ్ళు ఏ విధంగా వాళ్ళను వాళ్ళు మలచుకున్నారో, మిమ్మల్ని మీరు అలా మలచుకుంటే, మీరు అవతారాన్ని గుర్తించగలరు.

మిమ్మల్ని మీరు ఆ విధంగా మలుచుకోవటానికి మీరు గమనించాల్సిన విషయం ఏమిటంటే, దుష్టశిక్షణ తరవాత అవతారము యొక్క రెండవ ఉద్దేశ్యం ఏమిటంటే, శిష్ట రక్షణ. అంటే,

సాధువులకు కావలసిన
వాతావరణాన్ని సృష్టించడం.

- శ్రీ కానీ ఆ వాతావరణం సాధువులకి ఏర్పడుతుంది తప్ప అందరికీ ఏర్పడదు.

మీరు కూడ సాధువులుగా మారితే, ఆ వాతావరణంలో, ఆ సమాజంలో ఉంటారు.

ఇంకా మనం ఎవరమూ సాధువులం
కాలేకపోతున్నాం.

**కారణం ఏమిటంటే,**

ఏ గురువు దగ్గరకి వెళ్ళినా మనం కోరికలతోనే వెళ్తున్నాం.

ఋషులు ఎప్పుడైనా వరాలు అడగడం
మీరు విన్నారా?

రాక్షసులు అడిగారు.

- ❋ దేవుడిని వరాలు అడిగిన వాళ్ళందరూ అధోగతి పాలయ్యారు.
- ఇదే మనం చేస్తున్న తప్పు.
- కోరికలు కోరితే మీరు అసురులే.
- ముందు కోరికలు తీర్చమని అడిగి, ఆ తరవాత భగవంతుడి గురించి ఆలోచిస్తానంటే వాడు సాధువు కాదు.
- శ్రీ తమ తపస్సంతా ధారపోసి, మీ కోరికలు తీర్చటానికే గురు పరంపర వచ్చిందనా మీ ఉద్దేశ్యం?

కానీ మీరు కోరికలు కోరటం తప్పు అనటం లేదు.

- శ్రీ గురువులు మీరు కోరినవి ఇస్తున్నారంటే, మీ నుండి ఏదో ఆశిస్తున్నారేమో ఆలోచించండి.
- ❋ ఒక అద్భుతమైనటువంటి సమాజంలో మిమ్మల్ని సభ్యుల్ని చేయటానికి మీలో 3 శక్తుల్ని మేల్కొలపాలి అని గురువు కోరుకొంటున్నారు. అవి,

① సృజనాత్మకత - గురుర్బ్రహ్మ
② <u>సద్వినియోగం</u> - గురుర్విష్ణుః
③ <u>నిస్వా</u>ర్థత - గురుర్దేవో మహేశ్వరః

- ❋ ఎంతగా చెప్పినా మనుష్యుల్లో పై 3 శక్తులూ మేల్కొనక పోవడంతో మూడు విచిత్రమైన రోగాల్ని గురువులు మానవ జాతిలో ప్రవేశ పెట్టారు. అవి,

① కేన్సర్

② డయాబెటిస్

③ హార్ట్ ఎటాక్

* ఈ రోగాలు రాకుండానే 3 పనులు చేయడం ద్వారా ఆ విశేష శక్తుల్ని మీలో మేల్కొల్పవచ్చును. అవి,

① సమయదానము

② అంశదానము

③ ప్రతిభాదానము

పూజ్య గురుదేవులు పండిత శ్రీరామ శర్మ ఆచార్య పెట్టిన పేర్లు ఇవి.

* ఇచ్చిన తరవాత ఇది ఇచ్చాను అని చెప్పుకోకుండా ఉంటే, అది దానము.

-- అంచేత దానము ఇచ్చిన తరువాత దాని మీద ఏమీ హక్కు ఉండకూడదు. అప్పుడే అది ఉపయోగపడుతుంది.

-- కానీ దానము ఎక్కడ ఉపయోగపడు తుందో చూసుకొని అక్కడ దానిని నాటుకోవాలి.

① సృజనాత్మకత - సమయదానము - కేన్సర్

గురువు మీలో సృజనాత్మక శక్తిని మేల్కొలపాలని కోరుకుంటున్నాడు.

* సృజనాత్మకశక్తి ఉంటే మట్టిని ముట్టుకున్నా బంగారం అవుతుంది. అది లేక పోతే బంగారాన్ని ముట్టుకున్నా మట్టి అవుతుంది.

మానసికంగా ఐశ్వర్యవంతులు ఎప్పటికీ ఐశ్వర్యవంతులే.

గురువులే కాదు, గురుచేతనత్వం ఉన్న వ్యక్తులు కూడా ఎప్పుడూ ఐశ్వర్యంతోనె తులతూగుతూ వుంటారు

-- గురువుల సమాధులు కూడా ఐశ్వర్యం తో తులతూగుతూ ఉంటాయి.

అందరూ వాళ్ళకు కావలసిన వాటి కోసం గురువునో, ప్రభుత్వాన్నో ఎవరో ఒకర్ని అడుక్కోవటం తప్ప, వాళ్ళలోని సృజనాత్మక శక్తిని ఎంత చెప్పినా వెలికితీయటం లేదని, గురువులు కేన్సర్ అనే విచిత్రమైన రోగాన్ని మానవ జాతిలో ప్రవేశపెట్టారు.

* అడుక్కొని తినడం మానేస్తే క్యాన్సర్ పోతుంది.

* కేన్సర్ అంటే పనికిరాని కణాలను పెంచుకోవడం.

* కేన్సర్ పెరగటానికి కారణం నేడు మనం నేర్చుకుంటున్న విద్య.

-- మనకు ఎవరూ ఉద్యోగం ఇవ్వకపోతే మనం చదువుకున్న చదువులు ఎందుకూ పనికిరావు.

-- చివరికి ఆ చదువు మన మెదడులో కేన్సర్‌గా మారుతోంది.

కాలాన్ని సద్వినియోగపర్చుకోవడం కంటే పెద్ద సృజనాత్మకత ఎక్కడా ఉండదు.

ఎంత గొప్పవాడైనా వాడు సకాలంలో ఏదైనా చేస్తేనే మంచిది. సకాలంలో చేయని పని మీరు ఎప్పుడు చేసినా వృథాయే.

* ఇప్పుడు అవతారమూర్తి స్వయంగా భూమి మీద ఉన్నప్పుడు మీరు కాలాన్ని సద్వినియోగం చేయకపోతే మీలో కేన్సర్ ప్రబలుతుంది.

అందుకని కాలాన్ని సద్వినియోగం చేయండి.

ఏ పనినైనా సకాలంలో చేయండి.

② ***పరిపాలనాశక్తి - అంశదానము - డయాబెటిస్***

పరిపాలనా శక్తి అంటే పాలించే శక్తి, వనరులను సద్వినియోగం చేసే శక్తి.

మానవజాతిని గురుచేతనత్వం వైపు తీసుకెళ్ళటానికి గురువులు కనిపెట్టిన రెండవ రోగం - డయాబెటిస్.

✳ డయాబెటిస్ అంటే మన శరీరంలో శక్తిగా మారాల్సిన షుగర్ శక్తిగా మారదు.

***ఎంచేత అంటే,***

మీరు శక్తిని దురుపయోగం చేస్తున్నారు.

✳ ప్రాణానికి, ధనానికి చాలా దగ్గర సంబంధం ఉంది.

-- అందుచేత శక్తిని సద్వినియోగం చేయాలంటే ధనాన్ని సద్వినియోగం చేయాలి.

* అంశదానం రూపంలో ఏదైనా మంచి కార్యక్రమాల్లో ధనాన్ని సద్వినియోగం చేయడం ద్వారా దీనిని పాటించాలి.

③ ***నిస్వార్థత - ప్రతిభాదానము - హార్ట్ ఎటాక్***

* ప్రతిభాదానము హార్ట్ ఎటాక్ నుండి కాపాడుతుంది.

-- ప్రతిభను వ్యాపారంగా మార్చుకున్న వారికే ఆ శక్తి హార్ట్ ఎటాక్‌గా మారుతోంది అని గమనించండి.

ఈ విధంగా మీరు సమయదానము, అంశదానము, ప్రతిభా దానములను ఏదైనా మంచి కార్యక్రమాలకు వినియోగించండి. దీని వలన మీకు అతి త్వరలో ఒక రహస్యం బోధపడుతుంది.

* మీలో ఈ మూడు రోగాలు లేకపోవడం వలన సశరీరంగా ఉన్న ఆ కల్కి అవతారాన్ని మీరు గుర్తించగలుగుతారు.

కానీ, ఈ గురుపరంపర కార్యక్రమాలకు సహాయపడటంలో మనం గుర్తుంచుకోవలసిన వాటిలో మొదటిది,

గురువులు మీ సేవకులు కారు.

మీ కోరికలు తీర్చటానికి వాళ్ళు రాలేదు.

గురువు దగ్గరకు ఏ విద్య నేర్చుకోవటానికి మనం వెళ్తున్నాం అనేది అవగాహన చేసుకోండి.

ప్రస్తుతం మనం గురువుల దగ్గరకు అడుక్కొని తినటానికి వెళ్తున్నాం. ఇంక గురువు దగ్గర ఏం నేర్చుకుంటాం?

* మీ కోరిక తీరితే చేస్తానంటారు. కానీ చేయలేరు.

-- ఎందుకంటే, కోరికల పరంపర ఎప్పటికీ అంతం కాదు.

శ్రీ అందుచేత ఇంక మీ కోరికల్ని ప్రక్కన పెట్టి ప్రతిరోజూ 4 గంటల కాలాన్ని మీరు గురువుల ప్రణాళికలకు ఖర్చుపెట్టాలి.

-- ఆ టైమ్‌ని ఇంక మీ స్వార్థం కోసం, మీ పనుల కోసం వాడకూడదు.

దీన్ని ఒక డైరీగా వ్రాసుకోండి. రోజుకు నాలుగు గంటల పాటు లాభాపేక్ష, వ్యక్తిగత చింతన మానేసి కేవలం ఈ టైముని నేను గురువుల పనికి మాత్రమే ఉపయోగించాను అనే ఆనందం మీలో రావాలి.

శ్రీ మీ గురువు ఎవరైనా ఫరవాలేదు.
అది కాదు ముఖ్యం.
మీకు మీ వ్యక్తిగతమైన స్వార్థ చింతన లేకుండా, ఆ గురువు పని చేయటానికి ఏదైనా ఒక అవగాహన ఉందా అన్నది ముఖ్యం.

మీకు అవగాహన లేకపోతే, నన్ను అడగండి. మీరు ఏ గురువు శిష్యులైనా ఫరవాలేదు. అందరం కలిసి పనిచేద్దాం.

మిలట్రీలో చాలా రకాలైన ట్రూప్స్ ఉంటాయి. కానీ వారు చేసే యుద్ధం మాత్రం ఒక్కటే.

* కల్కి, అవతారం ఒకే లక్ష్యం కోసం వస్తుందికానీ, వేర్వేరు కల్కి అవతారాలకి (గురువులకి) వేర్వేరు లక్ష్యాలు ఉండవని మనకు అర్థం కావాలి.

శ్రీ అందుచేత మనం ఏ గురువుకి శిష్యులమైనా, వేరే గురువు శిష్యులుగా శిష్యరికం మార్చుకోవద్దు.

-- దానివలన మీరు ఇంకా భ్రష్టులౌతారు.

ఎవరు ఈ ఆశ్రమానికి వచ్చినా, మీ గురు పరంపర యొక్క ముఖ్యుల చిహ్నాలతో రండి. ఎందుకంటే ఆ చిహ్నాలలోనే మనం ఏం చేయాలో తెలుస్తుంది. మనం వేసుకునే దుస్తులే మనం చేయాల్సిన పని చెబుతాయి.

* మీరు చేసే ఆ పనులు మిగతా వాళ్ళ పనులతో క్లాష్ కావు.

-- వస్తే అది అవతారం కాదు. ఒకవేళ వచ్చిందంటే అది మీ అహంకారాలు, అవగాహనా లోపం వల్ల మాత్రమే.

రోజుకి 4 గంటల పాటు మీ స్వార్థ చింతన వీడి, మీ గురువు పని చేయాలనే సంకల్పం వుండే సమూహాన్ని తయారు చేయాలని నేను కోరుకుంటున్నాను. మీ గురువు ఏమనుకుంటున్నాడో దానిని అర్థం

చేసుకుని, దానికి తగినట్టు పనిచేయాలి. అది కూడా స్వార్థచింతన లేకుండా చేయాలి.

హనుమంతుడు రాముడి కోసం ఎలా పనిచేశాడో, కృష్ణుడి కోసం ఆయన తరపున వాళ్ళు ఎలా పనిచేసారో, అలాంటి పని చేసే వాళ్ళు కావాలి, మీ పనుల కోసం కాదు. మీ ఆచరణలో అలాంటి పట్టుదల లేకపోతే, ఈ సప్తఋషి ఆశ్రమం మీకు ఉపయోగపడదు.

రెండవది,

శ్రీ మీ విశేషమైన ప్రతిభ గురువుకి దత్తం కావాలి. కుటుంబానికి కాదు.

**ఎందుకంటే,**

కుటుంబాలు కేవలం ఋణానుబంధాలతో ఏర్పడినవి మాత్రమే. అది తీరగానే ఆ కుటుంబంలో నువ్వు వుండలేవు.

-- అయినా వాళ్ళ గొడవే మీకు ఎక్కువైపోయింది.

✪ కానీ, జన్మజన్మల నుండి మీతోపాటు వుండి, రాబోయే జన్మలలో కూడా మనకు తెలిసినా, తెలియకపోయినా మనతో పాటు వుండే గురువుకి మన ప్రతిభను ఇవ్వలేకపోతున్నాము.

"మరైతే నా దగ్గర ఏ ప్రతిభ వుంది మాస్టారూ?" అని అడుగుతారు. మనలో కచ్చితంగా ఏదో ఒక ప్రతిభ ఉండే ఉంటుంది. ఆ ప్రతిభను మీరు పట్టుకోండి.

మొదటిది - కాలము,

రెండవది - ప్రతిభ,

మూడవది - వనరులు.

శ్రీ మీ దగ్గర ఉన్న వనరులు పరిపూర్ణంగా గురువుకి ఇచ్చుకోండి.

-- ఆ దమ్ము తెచ్చుకోండి.

✪ మీది అనుకునేది ఏదీ మీది కాదు. ఏ విధమైన ధనమూ మనది కాదు

మీది అనుకునే ఆ భ్రమ నుండి బయటపడి మన దగ్గరున్న మొత్తం వనరులను గురువుకి ఇచ్చేయగల్గితే అదొక స్థాయి.

శ్రీ లేకపోతే ఎంత ఇవ్వగలరో అంత ఎక్కువ ఇవ్వటానికి ప్రయత్నం చేయండి.

☹ మీ పిల్లవాడిని ఎల్‌కేజీలో చేర్చటానికి ఇరవైవేలు డొనేషన్ ఇవ్వగలరు, నెలకు మూడువేలు ఫీజు ఇవ్వగలరు.

-- కానీ, గురువుకి మాత్రం ఐదు రూపాయలు ఇస్తారు.

☺ గురువుకి మీరేమీ ఇవ్వరు! కానీ గురువు దగ్గర నుండి లాక్కోవాలి!

గురువుల దగ్గర నుండి లాక్కోవచ్చు కానీ, ఈ మూడు పనులు మీరు గురువుకి పరిపూర్ణంగా సమర్పించుకోవాలి.

మీరు ఈ మూడింటిని ఎలా సమర్పించుకున్నారన్నది ఒక డైరీగా వ్రాసుకోండి.

- మీ ప్రతిభను ఎలా ఖర్చుపెట్టారు?
- -- మీ కాలాన్ని ఏ పని చేసి ఉపయోగించారు?
- -- మీ వనరులలో ఎంత ఆ రోజు గురువుకి సమర్పించుకున్నారు?

ఈ విధంగా మీ జీవితాలను మార్చుకోగలిగితే, రాబోయే రోజులలో ఒక అద్భుతమైన సమాజాన్ని మనం చూడగలము.

**ముందస్తు సూచన ఏమిటంటే,**

- రాబోయే ఐదారు సంవత్సరాలలో ఆ సమాజం ఏర్పడుతుంది.
- -- ఇప్పటికే ఆ సమాజం చాలా చోట్ల కార్యరూపం దాలుస్తున్నది.
- ఆ సమాజం ధనాన్ని ఉపయోగించుకోవడం లేదు,

శక్తిని నియమంగా శుద్ధంగా వినియోగించుకుంటోంది.

అందుకే మీ శక్తిని మూడు రకాలుగా ఇవ్వమంటున్నాను. ఇవి ఇవ్వడం కనుక మీరు నేర్చుకుంటే, మీరు ఆ సమాజంలో చేరతారు.

- ఈ సమాజం ప్రపంచంలో వేరుగా గుర్తింపబడి, దీనిలో జీవిస్తున్న వ్యక్తులను ఒక అద్భుతమైన పిచ్చివాళ్ళలాగా ప్రపంచం చూస్తుంది.
- వీళ్ళు మంచివాళ్ళే, కానీ, ఏదో గురువు అంటారు, సమర్పణ అంటారు.
- -- మనుష్యులు బాగానే వున్నారు. చాలా ఆరోగ్యంగా వున్నారు.
- -- వీళ్ళు అమరులట అనే టాక్ వస్తుంది.

ఇప్పుడు ఈ ఆశ్రమాన్ని చూడటానికి వస్తున్నట్లే, మీరు ఆ సమాజాన్ని చూడటానికి వెళతారేమో.

- కానీ ఆ సమాజంలో మీరు భాగస్వామ్యులు కావాలంటే మాత్రం ఈ మూడు పనుల్ని మీ గురువుల కోసం చేయండి.
- ఆ సమాజం ఇప్పటికే ఏర్పడివుంది.
- -- మీరు అందులోకి వెళతారా, వెళ్ళరా అనేదే ప్రశ్న.

ఆ సమాజం కొరకు మీరేమీ చేయక్కర్లేదు. దానికి ఒకే ఒక కండిషన్ వుంది,

'నేను' అనేది ఉండకూడదు.
కోరికల పరంపర ఉండకూడదు.

అందుకే మీకందరికీ నేను చెప్పదలుచుకున్నది ఏమిటంటే, మీ గురువుకి మీరు సేవ చేయాలి తప్ప, గురువు చేత సేవ చేయించుకోకండి.

అది మనం చేసే పెద్ద తప్పు. గురువు యొక్క ప్రణాళిక మీరు అర్థం చేసుకోండి.

శ్రీ రాబోయే 8 సంవత్సరాలలో ప్రపంచంలో ఏర్పడబోయే ఆ నూతన సమాజంలో మీరు సభ్యులు కాదలచుకుంటే,

-- ఇప్పటి నుండి మీరు సిద్ధంగా వుంటే,

-- ఆ సమాజం పెట్టే పరీక్షలకు మీరు నిలబడగలరు.

దానికి అనుగుణ్యంగా ఇక్కడ సప్త ఋషి ఆశ్రమంలో జరిగే కార్యక్రమాలలో మిమ్మల్ని పాలుపంచుకోమంటున్నాను.

ఎంత ఎక్కువ మంది పాలుపంచుకుంటే అంత మంచిది. ప్రొద్దున్న గంటన్నర, మధ్యాహ్నం గంటన్నర, సాయంత్రం గంటన్నర ఇక్కడ జరిగే కార్యక్రమాలలో మీరు పాలుపంచుకోండి. ఆ సమయాలలో ఒక అరగంట సంధ్యావందనం, ఒక అరగంట లలితా సహస్ర పారాయణం, ఒక అరగంట మంత్రజపం, ధ్యానం ఉంటాయి.

ఇవి కాక, ప్రొద్దున్న 8 నుండి 10 గంటల వరకు, మధ్యాహ్నం 12 నుండి 4 గంటల వరకు, సాయంత్రం 4 నుండి 6 గంటల వరకు పంచకోశ సాధన, షట్చక్ర జాగరణ, త్రిగ్రంథి బేధన మీద నిరంతరం మూడు రోజుల క్లాసులుగా జరుగుతాయి.

వీటి కోసం మీరు 52 సార్లు రావలసి వస్తుంది. అంటే మొత్తం 156 సార్లు, అంటే 156 రోజులు తరగతులలో పాల్గొనాలి.

ప్రతి మూడు రోజులకి కేవలం రెండే రెండు సాధనలు మీకు చెప్పబడతాయి. అవి సాధన చేసి, ఇంటికెళ్ళి అభ్యాసం చేయండి.

అందులో మీరు పూర్తిగా సాధనత్వం సంపాదించిన తరవాతనే తరవాత జరిగే మూడు రోజులకు రండి. అప్పుడు జరిగే పరీక్షలో పాసయితేనే తరవాత సాధనలో పాల్గొంటారు. లేకపోతే తిరిగి అదే సాధనలు చేయవలసి ఉంటుంది.

సాధనలు ఎన్ని సార్లు చేస్తే అంత మంచిది. ఈ సాధనల కోసం వచ్చే వ్యక్తులకు మొత్తం సిలబస్ నేర్పబడుతుంది.

ఇది కాకుండా ఈ ఆశ్రమంలో స్పెషాలిటీ "శిరిడీ సాయి". శిరిడీ సాయి చరిత్ర పారాయణ అఖండంగా జరగాలి. అది నిరంతరం జరిగేటట్లు చూడండి.

అంతే కాకుండా నేటి పరిస్థితులకు అనుగుణ్యంగా ఒక విశేషమైన మంత్రాన్ని జపించండి. అది,

ఓం సాయి వేంకటేశ శ్రీరాం ఓం

ఈ మంత్రం నిరంతరం అవు నేతి సమ్ముఖంలో అఖండ జపంగా జరగాలి. దీనికి కావలసిన ప్రణాళికలు వేసుకోండి.

స్వస్తి.

❀✲❀

# సమర్థ సద్గురు స్పర్శ ధ్యాన విధానము

**ధ్యాన విధానము**

① సూర్యోదయ, సూర్యాస్తమయ వేళల్లో వేయవలసిన రెండు ఆహుతులు (విధానము దిగువన ఇవ్వబడినది).

② స్థిర ఆసనంలో (వీలైతే పద్మాసనం) వెన్ను, మెడ, శిరస్సు నిటారుగా ఉంచుకుని హాయిగా కూర్చోవటం.

③ ఓంకారము, ఆ పరమేశ్వరుని యొక్క మహిమను తెలియజేసే ఈ 4 పతంజలి యోగసూత్రాలను ఉచ్ఛరించటం.

క్లేశ, కర్మ విపాక ఆశయైః అపరామృష్టః పురుష విశేషః ఈశ్వరః
తత్ర నిరతిశయం సార్వజ్ఞబీజమ్
సః పూర్వేషామపి గురుః కాలేన అనవచ్ఛేదాత్
తస్య వాచకః ప్రణవః

④ వెనుక ఇచ్చిన పటములో చూపబడిన విధానంలో 21 సార్లు ఓంకారమును ఉచ్ఛరించటం.

⑤ 21వ ఓంకార బిందువు వద్ద గురు స్పర్శకై 20 నిముషాల పాటు తపించటం.


⑥ పటములో దిగువన ఇవ్వబడిన శ్రీమాతా శ్రీమహారాజ్ఞీ ... మంత్రమును ఉచ్ఛరించి నెమ్మదిగా కళ్ళు తెరవటం.

## సూర్యోదయ, సూర్యాస్తమయ సమయంలో వేయవలసిన రెండు ప్రత్యేక ఆహుతులు

రాగి ప్లేటులో చిన్న ఆవు పిడకతో అగ్నిని రాజేసి అందులో క్షతముకాని (ముక్కలు కానటువంటి) రెండేసి బియ్యపు గింజలతో ఈ క్రింది మంత్రాలతో ఆహుతులు వేయాలి.

| | |
|---|---|
| **సూర్యోదయం:** | ఓం సూర్యాయ స్వాహా । ఇదం సూర్యాయ ఇదం నమమ ॥ |
| | ఓం ప్రజాపతయే స్వాహా । ఇదం ప్రజాపతయే ఇదం నమమ ॥ |
| **సూర్యాస్తమయం:** | ఓం అగ్నయే స్వాహా । ఇదం అగ్నయే ఇదం నమమ ॥ |
| | ఓం ప్రజాపతయే స్వాహా । ఇదం ప్రజాపతయే ఇదం నమమ ॥ |

## సమర్థ సద్గురు స్పర్శ




ఓం శ్రీమాతా శ్రీమహారాజ్ఞీ శ్రీమత్ సింహాసనేశ్వరీ
చిదగ్నికుండ సంభూతా దేవకార్య సముద్యతా
శ్రీశివా శివ శక్త్యైక్యరూపిణీ లలితాంబికా ఓం

ఏ అవతారము కోసము మానవజాతి
ఎదురు చూచుచున్నదో,
ఆ కల్కి అవతార ప్రాకట్యము
జరిగిపోయింది.

శ్రీ అంచేత అవతారం కొరకు వేచివుండటం కాదు, జరిగిపోయిన అవతారాన్ని మీరు గుర్తించగలిగితే, ఆ అవతారాన్ని మీరు ఉపయోగించుకోగలరు.

❀ కల్కి అవతార ప్రాకట్య చిత్రీకరణలో గుర్రం నేల మీద నడవదది.

-- కల్కి అవతారము ఆకాశంలో ఉంది.

శ్రీ అంచేత ఆకాశంలో లీనమైపోగలిగే వ్యక్తులు కల్కి అవతారానికి సహాయపడగలరు.

-- అదే సమర్థ సద్గురు స్పర్శ ధ్యానముగా నేను మీకు అందించాను.

శ్రీ అంచేత మీరు కల్కి అవతారానికి ఉపయోగపడాలి అంటే,

-- ధ్యాన విధానంలో నిష్ణాతులు అవ్వాలి.

నీలో ఉన్నటువంటి ఆ పరమ శాంతస్థితి,
అదే కల్కి అవతారం.
అది ప్రకటీకరించబడాలి.

శ్రీ నెవర్ బిఫోర ఏ ఛాన్స్,
మళ్ళీ ఈ ఛాన్స్ రాదు.

అవతారమూర్తితో మీరు పనిచెయ్యాలీ
అంటే ఈ కల్పాంతం అయిపోవాలి.

**అదృష్టం ఏమిటంటే,**
అవతారమూర్తి ఉన్నప్పుడు
మీరు ఉన్నారు.

**కానీ దురదృష్టం కూడా ఏమిటీ అంటే,**
అవతారమూర్తి చస్తే తప్ప మీరు
అవతారమూర్తిగా ఆయనని గుర్తించరు.

మానవజాతి యొక్క ఇంతొక దౌర్భాగ్యం!

శ్రీ కల్కి అవతారములో ఉన్నటువంటి గొప్పతనం ఏమిటీ అంటే,
ఒక్క శరీరంతోనే ఉండదది.
కల్కి అవతారము సకల గురు
స్వరూపాలలో ఉన్నది.

శ్రీ అంచేత అవతారమూర్తితో మేము పని చేయలేకపోతున్నామని మనం ఏడవక్కర్లేదు, బాధపడక్కర్లేదు.

-- నీ రాయి కూడా ఆయన మీద పడి ఆయన్ని చంపకుండా ఉంటే చాలు.

## డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారి సాహిత్యం వివరాలు

| | | |
|---|---|---|
| 1. | రహస్య జ్యోతిర్విద్య | 40.00 |
| 2. | నవయుగాన్ని నిర్మించే సావిత్రీ సాధన | 85.00 |
| 3. | భూమిపై సశరీరంగా ఉన్న కల్కి అవతారం | 40.00 |
| 4. | సూర్యకిరణ విజ్ఞానము | 60.00 |
| 5. | మాస్టర్ ఆర్.కె. లెటర్స్ | 160.00 |
| 6. | ఐశ్వర్యము యొక్క మానసికస్థితి | 180.00 |
| 7. | సావిత్రీ ఉపన్యాసాలు | 240.00 |
| 8. | సీక్రెట్ డాక్ట్రిన్ ఉపన్యాసాలు | 400.00 |
| 9. | ప్రాక్టికల్ థియాసఫీ | 30.00 |
| 10. | భగవద్గీత ఉపన్యాసాలు - 5 భాగాలు | 725.00 |
| 11. | ఆణిముత్యాలు - 1 (పై 5 భాగాల ముఖ్యాంశాలు) | 150.00 |
| 12. | ధ్యానానికి మొదటి మెట్లు - యమ, నియమాలు | 20.00 |
| 13. | శ్వాస ధ్యానము | 20.00 |
| 14. | వేదమయ జీవనం | 50.00 |
| 15. | భారతీయ జీవితవిధానం | 30.00 |
| 16. | ఆహారాన్ని అమృతంగా మార్చండి | 20.00 |
| 17. | ఈనాటి బానిస చదువులకి ప్రత్యామ్నాయం | 18.00 |
| 18. | ఋషుల వారసత్వాన్ని పొందండి | 24.00 |
| 19. | 2011 లోగా జరుగనున్న మూడు విప్లవాలు | 24.00 |
| 20. | చేతనత్వ విజ్ఞానపు సంకేతాలు - ఆయుధాలు | 20.00 |
| 21. | భారతీయ సంస్కృతి అందించే మూడు వరాలు | 15.00 |
| 22. | నిత్యజీవితంలో గాయత్రీ మంత్రము (గాయత్రీ స్మృతి) | 20.00 |
| 23. | యోగవిద్యా రహస్యాలు (2 భాగాలు) | 36.00 |
| 24. | అనుగ్రహ మాలామంత్రము | 35.00 |

(వి.పి.పి. ద్వారా రూ. 25.00 అదనం)

**ప్రతులకు :**

సి. సీతారాముడు, 7-7-45/5, సురసయ్య అగ్రహారం, భీమునరం - 534 203.
ఫోన్ నెం. : 08816 - 234615, 99853 33039